## పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ

నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

న్యూఢిల్లీ,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): వచ్చే సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న 'పద్మ అవార్డులు 2026' కోసం నామినేషన్లు, సిఫార్సుల

మిగతా1 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## 2వేల కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): గడచిన ఆర్థిక సంవత్సరంలో జిహెచ్ఎంసిలో 2వేలకోట్లు పన్ను వసూళ్లు జరిగాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3వేల కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని కమిషనర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 12 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 35 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:33 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## అభివృద్ధి, వారసత్వం లక్ష్యంగా

# పయనం

- 2036 ఒలంపిక్స్ కోసం భారతయత్నం
- విపక్షాలది కుటుంబ రాజకీయం
- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా



వారణాసి,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని

మిగతా 2లో..

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

## ఇందుకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధంచేయాలి

## ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి

## అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు- అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.),రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్- చాంద్రాయణ గుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు- రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం

మిగతా 2లో..

## మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి

- బాపూఘాట్‌లో గాంధీ సరోవర్ నిర్మాణం
- మీరాలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులు
- అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్య మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు- మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత

మిగతా 2లో..

## బీఆర్ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): హనుమకొండలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు అనుమతులపై విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. శుక్రవారం విచారణ జరిగింది. ఆ సభకు అనుమతిపై పరిశీలిస్తున్నామని కోర్టుకు జీపీ తెలిపారు. వారం రోజుల్లో వరంగల్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సభ కోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్‌ను అనుమతించకపోవడం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే 17 లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఈనెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నిర్వహించాలని నిర్ణయించారు.

మిగతా 2లో..

## ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహ ఏర్పాటు

- స్థలాన్ని పరిశీలించిన సీఎం తదితరులు
- పూలే జయంతి సందర్భంగా నివాళులు
- అంబర్‌పేట విగ్రహం వద్ద సీఎం, తదితరుల పుష్పాంజలి

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు- స్థల పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు

మిగతా 2లో..

## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

- గౌలిగూడ నుంచి తాడ్‌బన్ ఆంజనేయ మందిర్ వరకు ర్యాలీ
- భారీగా పోలీస్ బందోబస్తు..ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో శనివారం ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నారు. హనుమత్ జయంతి శనివారం రావడంతో మరింత కోలాహలం నెలకొననుంది. ఈ శోభాయాత్ర గౌలిగూడలోని శ్రీ రామమందిరం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమై, నగరంలోని పలు కీలక ప్రాంతాల గుండా తాడ్‌బండ్‌లోని శ్రీ హనుమాన్ మందిరం వద్ద ముగుస్తుంది. శోభాయాత్ర మార్గం పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్‌కోఠి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీ నగర్ బ్యాక్ సైడ్ వైశ్రాయ్ హోటల్, ప్రాగా టూల్స్, కవాడిగూడ, సీజీవో టవర్స్, బన్సీలాల్‌పేట రోడ్

మిగతా 12లో..



# భగ్గుమన్న బంగారం ధర

## మేలిమి బంగారం రూ.96,450కు చేరిక

**బంగారం ధర మళ్లీ భగ్గుమంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడికి పెట్టుబడులు మళ్లుతున్నాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.6250 పెరిగి శుక్రవారం రూ.96,450కు చేరింది. సాయంత్రం 6 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.96,430 స్థాయి వద్ద ట్రేడయ్యింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాము) బంగారం ధర 3,223 డాలర్ల వద్ద కొనసాగుతోంది.**



న్యూఢిల్లీ,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): ఇంట్రాడేలో 3,237 డాలర్లకు చేరుకుంది. దీన్ని అనుసరించి దేశీయంగా 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు ) బంగారం ధర రూ.96 వేల మార్కు దాటింది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.96 వేలు పలుకుతోంది. వెండి కిలో రూ.95,500 పలుకుతోంది. వాణిజ్య యుద్ధ భయాలతో ఏప్రిల్ 2న బంగారం ఔన్సు అంతర్జాతీయంగా 3200 డాలర్లను తాకింది. తర్వాత లాభాల స్వీకరణతో కాస్త తగ్గుముఖం పట్టింది. అయితే, ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం కొనసాగించారు. ఈ పరిణామాలు వాణిజ్య, ఆర్థిక అనిశ్చితులకు కారణమయ్యాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. డాలర్ ఇండెక్స్ నూరు డాలర్లకు దిగువకు చేరడం పసిడికి మరింత డిమాండ్ పెంచింది. సెంట్రల్ బ్యాంకులు కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలను పెంచుకుంటుండడంతో పుత్తడి ధరకు రెక్కలు రావడానికి కారణమని విశ్లేషిస్తున్నారు.

## టెట్ షెడ్యూల్ విడుదల

జూన్ 15నుంచి 30వరకు టెట్ పరీక్షలు

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గతేడాది జులైలో

మిగతా 12లో..

## నాంపల్లి పోక్సో కోర్టు సంచలన తీర్పు

### అత్యాచార నిందితుడికి 25 ఏళ్ల జైలు

హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): నాంపల్లి లోని పోక్సో కోర్టు శుక్రవారం సంచలన తీర్పుని వెలువరించింది. 2023లో రాజ్‌భవన్ మక్త ప్రాంతంలో మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడు శ్రీనివాస్‌కు కోర్టు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ కేసు తీర్పు ప్రకటనతో బాధిత కుటుంబానికి న్యాయం లభించిందన్న భావన

మిగతా 12లో..

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

- ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం
- 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
- దానిపై రుణాలు ఎలా తెచ్చరో చెప్పాలి?
- దీనిపై సీబీఐ విచారణ జరగాల్సిందే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



హైదరాబాద్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన

మిగతా 12లో..

# సంపాదకీయం

## కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఏ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ–రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు–అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఏ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్ఐఏ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఏ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ–రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపిన న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్ఐఏ చేసిన కృషి సాహససోపేత మైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివరాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

## బీఆర్‌ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

మొదటిపేజీ తరువాయి..

ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది వరకు సభ నిర్వహిస్తామని గులాబీ పార్టీ పేర్కొంది. అయితే అందుకు పోలీసుల అనుమతి నిరాకరించడంతో బీఆర్‌ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈరోజు విచారణ జరుగగా.. 17లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలంటూ విచారణను వాయిదా వేసింది.

## ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్ లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి

మొదటిపేజీ తరువాయి..

ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్



ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్ కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు–అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్ను ఏర్పాటు–చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్ తో పాటు–పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటు–లో ఉండాలని సూచించారు.

ట్యాంక్ లో నీటిని శుద్ధి చేయటంతో పాటు– ఐలాండ్ ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మీర్ అలం ట్యాంక్లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీ తో పాటు– పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మీర్ అలం బ్రిడ్జితో పాటు– ఈ ఐలాండ్ జోన్ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవెలప్మెంట్ ఎ÷–లాన్ను దృష్టిలో పెట్టు–కొని జూ పార్కును అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్ గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యాటకులను మరింత ఆకట్టు–కునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

మొదటిపేజీ తరువాయి..

ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ– అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆర్‌ఆర్‌ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో



దృష్ట్యా మెట్రోను మిర్ఖాన్‌పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు.

హెచ్ఎండీఏతో పాటు ఫ్యూచర్ సిటీ–డెవెలప్మెంట్అథారిటీని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ–వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు– చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.

## యూపిలో భాకీ వర్షాలతో అతలాకుతలం

### 22మంది మృతి చెందినట్లు వెల్లడి

### సాయం ప్రకటించిన సిఎం యోగి

లక్నో,ఏప్రిల్11(ప్రజాజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడించారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.ఝూజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది. బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు. మృతుల కుటు–ంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు.

## ప్రజల సంక్షేమానికి అంకితమైన ఇందిరమ్మ ప్రభుత్వం

### ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చాం

### అంబేడ్కర్ జయంతి రోజు భూభారతి ప్రజలకు అంకితం

### రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

రాజన్నసిరిసిల్ల, ఏప్రిల్11(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇది ప్రజలకు గౌరవం ఇచ్చే ముఖ్యమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణిలో చోటుచేసుకున్న అవకతవకలన్నీ సరి చేయడం కోసం కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, మూడు నెలలు కూడా పూర్తవకముందే దానికి సంబంధించిన విధానాలు రూపొందించడంలో ప్రభుత్వం చూపిన వేగాన్ని మంత్రి వివరించారు. అంబేడ్కర్ జయంతి రోజున శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. పేదవారు సంపాదించిన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో అనేక భూసంబంధిత ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం రూపొందించబడిందని పేర్కొన్నారు. ఒక్క గజం భూమికి కూడా భద్రత కల్పించేలా భూభారతిలో ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 8.19 లక్షల కోట్లు– అప్పు చేసి, నాయకులు ఫామ్ హౌస్‌లలో విశ్రాంతి తీసుకున్నారని విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా మంత్రి స్పందించారు. గత ప్రభుత్వంలోనే ప్రాజెక్టు వాస్తవానికి కూలిపోయిందని తెలిపారు. కానీ అయినా ÷ుశెగశశ రైతులు వర్షాకాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అధికంగా ధాన్యం ఉత్పత్తి చేయగలిగారని గర్వంగా వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా కొన్ని హామీల అమలు ఆలస్యం అవుతున్నా, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం, ప్రతిపక్షాల కుట్రలన్నీ కూడా నిజాయితీతో ఎదుర్కొంటూ, ప్రభుత్వం పేదలకు న్యాయం చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సాగులో ఉన్న సీతారామ కాలువ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. పోడు భూముల సమస్యను కూడా ఈ ప్రభుత్వం లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పులుసు బొంత ప్రాజెక్ట్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి త్వరలో శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు.

## పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

ప్రక్రియను కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ప్రారంభించింది. పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు, సిఫార్సులకు ఆఖరి తేదీ జూలై 31 అని, వాటిని రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ పై ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారని శుక్రవారం విడుదలైన ఒక అధికార ప్రకటన తెలియజేసింది. పద్మ అవార్డులు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలు. ఏటా రిపబ్లిక్ డే ముందు రోజు ప్రకటిస్తుంటారు. అన్ని రంగాలు, కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సాంఘిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వర్తక, పరిశ్రమ మొదలైన విభాగాలలో విశిష్ట, అసాధారణ విజయాలకు, సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తుంటారు. కులం, జాతి, వృత్తి, హోదా లేదా లింగ వివక్ష లేకుండా ప్రజలు అందరూ ఈ అవార్డులకు అర్హులు. అయితే, డాక్టర్లు, సైంటిస్టులు మినహా పిఎస్‌యులలో పని చేస్తున్నవారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అనర్హులు. పద్మ అవార్డులను 'ప్రజల అ వా ర్డు లు ' గా మార్చేందుకు ప్రభుత్వం నిబద్ధమై ఉందని అధికార ప్రకటన తెలిపింది. అందువల్ల స్వీయ నామినేషన్ సహా నామినేషన్లు, సిఫార్సులు చేయవలసిందిగా పౌరులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొన్నది. మహిళలు, సమాజంలోని బలహీన వర్గాలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు, దివ్యాంగులు, సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్నవారిలో గుర్తింపునకు నిజంగా అర్హులైన, ఘనత సాధించిన ప్రతిభావంతులను గుర్తించేందుకు పటిష్ఠ కృషి జరుగుతుందని ప్రకటన సూచించింది. నామినేషన్లు, సిఫార్సులను, గరిష్ఠంగా 800 పదాలతో వివరణాత్మక పత్రంతో సహా పైన పేర్కొన్న పోర్టల్‌లో అందుబాటు–లో ఉన్న ఫార్మాట్‌లో సంబంధిత వివరాలు అన్నీ పొందుపరచవలసి ఉంటు–ంది. ఆయా రంగంలో లేదా విభాగంలో సిఫార్సు చేసిన వ్యక్తి విశిష్ట, అసాధారణ ఘనతలు,సేవను స్పష్టంగా ఆ పత్రంలో పేర్కొనాలి.



## 2వేల కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు

మొదటిపేజీ తరువాయి..

మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి న్యాయం చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల కోసమే ఆ ఆదాయాన్ని ఖర్చు చేస్తామని చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో గ్రేటర్‌లో రూ.2వేల కోట్లకుపైగా ఆస్తి పన్ను వసూలు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కమిషనర్.. ఆస్తి పన్ను విభాగంలోని అధికారులు, సిబ్బందిని సత్కరించారు. బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ రెవెన్యూ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లను అభినందిస్తూ ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆస్తి పన్ను చెల్లించిన నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆస్తి పన్నుకు సంబంధించిన సమస్యలను ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లోనే పరిష్కరించాలని నిర్ణయించాం. నగరంలో చేపట్టిన జీఐఎస్ సర్వే ద్వారా 9 లక్షల ఆస్తుల సర్వే పూర్తయింది. దాని వల్ల ఆస్తి పన్ను వసూళ్లు మరింత పెరగొచ్చన్నారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టర్, జనగాం గారి ప్రకటన

**ఫారం –VII**

రూఢీ ప్రకటన

(చూడుము సబ్ రూల్-1, రూల్-25, సెక్షన్ -19(1) చట్టం -30/2013)

జిల్లా కలెక్టర్, జనగాం గెజిట్ నెం.ఎల్ఎ/జిఎస్/11/2025 తేది:02-04-2025
జిల్లా కలెక్టర్, జనగాం ఫైల్ నెం.జి1/413/2024 తేది:25-03-2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఫైల్ నెం. బి/333/2024-2 తేది:10-03-2025

జనగాం జిల్లా, ఘన్పూర్ స్టేషన్ మండలంలోని తాటికొండ గ్రామములో ఈ క్రింద అనుబంధంలో చూపబడిన ఎ.2-15 గుంటల భూమి ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా వ్యవసాయ భూములకు సాగునీరు అందించుటకు గాను జె. చొక్కారావ్ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద గండి రామారం ట్యాంక్ యొక్క హై లెవెల్ కుడి ప్రధాన కాలువకు డిస్ట్రిబ్యూటరి 2ఎల్ కాలువ కి.మీ. 0.000 నుండి 0.480 టి.ఇ. వరకు నిర్మాణం నిమిత్తం తెలంగాణ ప్రభుత్వము జిల్లా కలెక్టర్, జనగాం వారి ద్వారా భూసేకరణ చట్టం-30/2013 ప్రకారము సేకరించుటకు నిర్ణయించినారు.

కావున పైన తెలిపిన ప్రాజెక్టులో డి-2ఎల్/హెచ్ఆర్ఎంసి కాలువ నిర్మాణము కొరకు జనగాం జిల్లా, రఘునాథపల్లి మండలములోని, అశ్వరావ్‌పల్లి గ్రామములో ఈ క్రింద అనుబంధంలో చూపబడిన ఎ.2-15 గుంటల భూమిని సేకరించుటకు రూఢీ (Declaration) ప్రకటన జారీ చేయనైనది.

**అనుబంధం**

కెనాల్ పేరు:డి-2ఎల్/హెచ్ఆర్ఎంసి కి.మీ. 0.000 నుండి 0.480 (టి.ఇ) వరకు

| క్రమ సంఖ్య | సర్వే నెం. | టైటిల్ రకం | భూమి రకం తరి/ మెట్ట | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ-గుం | పట్టాదారు / అనుభవదారు | వృక్షములు/ నిర్మాణములు ఇంకా ఏవైనా |
|---|---|---|---|---|---|---|
| తాటికొండ గ్రామము | | | | | ఘన్పూర్ స్టేషన్ మండలము | |
| | | | కి.మీ.0.000 నుండి 0.480 (టి.ఇ) వరకు | | | |
| 1 | 566 | పట్టా | మెట్ట | 0-23 | కొత్తపల్లి రాజేంద్రప్రసాద్ తండ్రి ముత్తిలింగం (0-23) | |
| 2 | 565 | పట్టా | మెట్ట | 1-32 | రవిచంద్రు (0-11) | |
| | | పట్టా | మెట్ట | | భూనోత్ వెంకట్ రావు తండ్రి బోజ్యా (0-17) | |
| | | పట్టా | మెట్ట | | ఉదావతు లాలూ తండ్రి మంగ్య (0-13) | |
| | | రోడ్ | మెట్ట | | రోడ్ (0-02) | |
| | | పట్టా | మెట్ట | | కైతి సాతి రెడ్డి తండ్రి సోమిరెడ్డి (0-13 1/2) | |
| | | పట్టా | మెట్ట | | చల్లా శేషాద్రి రెడ్డి తండ్రి యాదగిరిరెడ్డి (0-15 1/2) | |
| | | పూర్తి మొత్తం | | 2-15 | | |

భూసేకరణ చట్టం, 30/2013లోని సెక్షన్-15 క్రింద ఇచ్చిన అభ్యంతరములను పరిశీలించిన పిదప ఇట్టి రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణ భూసేకరణ ద్వారా ఏ ఒక్క కుటుంబం కూడా పై గ్రామములో నిర్వాసితులు కావడము లేదు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్, ఖనిజములు మరియు ఇతరములు ఇట్టి భూములలో లేదా భాగములో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడదు.

భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, ఎల్.ఎ.-ఆర్ & ఆర్, యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్టులు, జనగాం వారి కార్యాలయంలో భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయము పని చేయు దినములలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ.ఆర్&ఆర్, యూనిట్-1, నీటి పారుదల ప్రాజెక్టులు,జనగాం
సం/- అదనపు కలెక్టర్, జనగాం
సం/- జిల్లా కలెక్టర్, జనగాం

DIPR Ro.No.25/LA/PP/Advt/Pub/2025-26


# అభివృద్ధి, వారసత్వం లక్ష్యంగా పయనం

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన




అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

# బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా పూలే

– ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

– ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా పూలే జయంతి వేడుకలు





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి) :** ఫేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పా టు పడాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా పిలుపునిచ్చారు. 199 వ మహాత్మా జ్యోతి బా పూలే జన్మదిన వేడుకలను ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని బీసీ స్ట డీ సర్కిల్ లో విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళలర్పించారు. అనంతరం భుక్తా పూర్ పూలే చౌక్‌లో జ్యోతి బాపులే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళుల ర్పించిన అనంతరం జడ్పీ స మావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జ్యోతి బాపూలే జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్ జ్యో తి ప్రజ్వలన చేసి ప్రారంభించా రు. అనంతరం మహాత్మా జ్యోతి బాపూలే చిత్ర పటానికి పూ ల మాలలు వేసి ఘనంగా ని వాళులర్పించారు. అనంతరం జి ల్లా కలెక్టర్ స్కోచ్ అవార్డు అందుకున్న సందర్భంగా శాస నసభ్యులు, బీసీ సంఘాల నా యకులు జిల్లా కలెక్టర్‌ను శా లువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కి, స్త్రీల విద్యకోసం పాటు పడి న మహాత్మా జ్యోతి బాపూలే అందరికి ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలకు విద్యను అందిం చేం దుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే సా మాజిక కార్యకర్త, మేధావి, కు లాలకు అతీతంగా బడుగు బ లహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మస్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధి కారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారతదేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రా రంభించి విద్యను సమాన హ క్కుగా మహిళలకు అందించేం దుకు కృషి చేశారని ఆయన తె లిపారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కృషి మరువలేనిదని ఆయన ఆశ యాలను, అడుగుజాడల్లో న డవాలని అన్నారు. చదువు తోనే సామాజిక అభివృద్ధి జ రుగుతుందని భావించిన ఆయన ఆ రోజుల్లోనే విద్యాభి వృద్ధికి కృషి చేశారని ఆయన అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సామాజికంగా అన్ని వర్గాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆర్‌డిఓ వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారి రా జలింగు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బిసి సంఘం అధ్య క్షులు దత్తు, సెక్రటరి కలాల శ్రీని వాస్, మాలి సంఘం రాష్ట్ర అ ధ్యక్షులు సుకుమార్, విజయ్ కుమార్, బీసీ సంఘం నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జోడేఘాట్ తుడుందెబ్బ రాష్ట్రమహాసభలు


– రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి) :** ఆదివాసీ హక్కుల పోరాట స మితి (తుడుందెబ్బ) రాష్ట్ర మ హా సభలుఈ నెల 12, 13, 14 తేదీలలో మూడు రోజుల పా టు కొమురం భీమ్, ఆసిఫాబా ద్ జిల్లా కెరమేరి మండలం కొ మురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్ లో, నిర్వహించడం జరుగుతుందని తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలకు తెలంగా ణ రాష్ట్రములోని, అన్నీ జిల్లా ల మండల కమిటీ, డివిజన్ కమిటీ జిల్లా కమిటీ రాష్ట్ర కమి టీ బాధ్యులు అనుబంధ సం ఘాలు, రాయిసెంటర్ 9 తెగల సంఘ నాయకత్వం హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొన సాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చే సేందుకు భవిష్యత్ కార్యాచర ణ రూపొందించడం, ఆదివాసీ ల, మనుగడను కోల్పోతున్న, ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగంలోని ఆదివాసీ హక్కులు, చట్టాలను జి,ఓలు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొ న సాగించడానికి ప్రణాళికలు రూపొదించడం, రాష్ట్రములో ఆదివాసీల భవిష్యత్ తీవ్ర ని రాశకు గురైందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభి వృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నా యని, ఆదివాసీల భూములు పరాయి కర్ణకు గురైనాయని, ఆదివాసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని, రాజ కీయ పార్టీలు కేవలం ఆదివాసీ లను ఓటు బ్యాంక్ గానేచూస్తు న్నాయని, రాష్ట్రము లోని ఆది వాసీలు ఎదుర్కొంటున్న సమ స్యలను చట్టసభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయ్యారని, ఆదివాసీల పై జరుగుతున్న కు ట్రలను, దాడులను తిప్పి కొ ట్టెందుకు ఆదివాసులు సంసి ద్ధం కావాలని సంకల్పిస్తూ జో డెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభల కు ప్రతీ ఒక్కరూ హాజరై విజ య వంతంచేయాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి) :** అధికార కాంగ్రెస్ పార్టీ కాదని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీ నా యకులు బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు. శుక్రవారం భీంపూర్ మండలంలోని తాంసీ కె గ్రా మానికి చిందిన తాజామాజీ సర్పంచ్ వినోద్ తో కలిసి కాం గ్రెస్ పార్టీ నాయకులు భుజంగ్ రావ్, రషీద్ ఖాన్, గంగన్న, దేవన్న తదితరులు బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ చేతుల మీ దుగా బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నియో జక వర్గంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షి తులై అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఉన్న వ్యతిరేకను భ రించలేక బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలక న్వీనర్ నాగయ్య, ఎంపీపీ సం తోష్, వైస్ ఎంపీపీ లస్మన్న, సర్పంచ్ లింబాజీ, గంగయ్య, కాల్చప్ యాదవ్, ప్రవీణ్, అఫ్రోజ్, ఎంపీటీసీ మహేందర్, మండల నాయకులు, కార్య కర్తలు అభిమానులు ఉన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 11 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాల యంలో, కె.శ్యామ్ సుందర్ మరియు రెవెన్యూ సిబ్బంది ఘనంగా మహనీయుని చిత్రపటానికి పూలమాల అర్పించి, సమ సమాజ స్థాపన కోసం చేసిన కృషిని త్యాగని రాతిని కొనియాడారు,ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తాసిల్దార్ హీరాలాల్, ఆర్ ఐ నోసింగ్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మేహారు జున్నిసా, స్రవంతి,సంజీవ్, నరేష్, రమేష్,ఆశాతాయి, మచందర్,సల్మాన్,ప్రదీప్,పాల్గొన్నారు,

# మహాత్మ జ్యోతిబాపూలే సేవలు మరువలేనివి



- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్
- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :** బహుజనుల సంక్షేమానికై కాంక్షించిన మహానేత, దేశ విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే సేవలు మరువలేనివని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేడు అందరికీ విద్యావకాశం ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూలే వంటి ఎందరో మహనీయుల దయవల్ల నేడు ప్రతి ఒక్కరికి చదువుకునే అవకాశం లభిస్తుందని గుర్తు చేశారు. అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ బాగా చదువుకొని ఉన్నత విద్యాభివృద్ధికి ఎవరికివారు కృషి చేసుకోవాలని సూచించారు. తద్వారా ఉజ్వల భవిష్యత్తు లభించి బతుకు బాగుంటుందని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి బాగా చదివి పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకురి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ యూనిట్ టు కోఆర్డినేటర్లు రేష్మ, గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి పనులను సమర్ధవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** జిల్లాలోని గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమం కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పని చేసి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు, శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఇన్చార్జ్ జిల్లా సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తంలతో కలిసి డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సి.డి.పి.ఓ.లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టి.బి. ముక్తో గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేయాలని, 2025 సంవత్సరం పూర్తి అయ్యేలోగా క్షయ వ్యాధిరహిత గ్రామపంచాయతీలుగా మార్చాలని తెలిపారు. క్షయ వ్యాధిని గుర్తించేందుకు చెస్ట్ ఎక్స్-రే గుర్తించడం జరుగుతుందని, 6 నెలలు అంతకు మించి క్రమంగా తప్పకుండా వైద్య సేవలు అందించి నియంత్రించవచ్చని, వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ మద్దతు క్రింద నెలకు 1000 రూపాయలు అందించడం జరుగుతుందని, ఒకరి నుండి ఒకరికి వేగంగా వ్యాప్తి చెందే ఈ వ్యాధిని తగు జాగ్రత్తలు పాటించి నిర్మూలించే విధంగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15, 16 తేదీలలో ప్రతి గ్రామపంచాయతీలో 0-6 సం.ల వయస్సు గల పిల్లల బరువు, ఎత్తు, ఎదుగుదులపై పంచాయతీ కార్యదర్శులు పరీక్షించాలని,ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలలో అనాథలు, తల్లి లేదా తండ్రి ఒక్కరు ఉన్న పిల్లలను గుర్తించి వారి పూర్తి వివరాలను సేకరించాలని, పాఠశాలలకు వచ్చే 6-18 సం.ల వయస్సు గల విద్యార్థులలో మూగ, చెవుడు, అంధులు, అంగ వైకల్యం, మానసిక దివ్యాంగులను గుర్తించి వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో 0-5 తరగతుల వరకు ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పిల్లలు, బి.ఈడి. డి. ఈడి. వాలంటీర్లను గుర్తించి వారి సహాయంతో వేసవిలో రోజుకు 2 గంటల సేపు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా పిల్లల పఠనా సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. రేషన్కార్డు పరిశీలన యాప్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయల లోపు వార్షిక ఆదాయంతో పాటు ఇతర అరతలు గల వారిని గుర్తించాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ నెల 30వ తేదీలోగా అరత గల వారిని గుర్తించాలని, ఎంపికైన వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవి అయినందున గ్రామపంచాయతీలలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తినట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని, ఇందు కొరకు ప్రతి మండల ప్రత్యేక అధికారి వద్ద 5 లక్షల రూపాయల నిధులను అందుబాటులో ఉంచడం జరుగుతుం దని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మే 25వ తేదీ లోగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామపం చాయతీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలు,ఇంకుడు గుంతలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల అవసరాలకు అనుగు ణంగా చర్యలు తీసుకోవాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. షెడ్యూల్డ్ తెగల జనాభా గల ప్రాంతాలను గుర్తించి అటవీశాఖ అధికారుల సమన్వయంతో అటవీ ప్రాంతాలు, పోడు భూములలో వెదురు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని, దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని, ఫించన్దారుల జాబితాలో వలసదారులు,మరణించిన వారిని గుర్తించి ప్రతి నెల 20వ తేదీలోగా మరణించిన వారి వివరాలు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అందించాలని, తద్వారా జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, స్పౌజ్ ఫించన్ లబ్ది పొందేలా చూడాలని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామపం చాయతీల వారిగా అభివృద్ధి పనుల పురోగతి సమీక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పైలెట్ ప్రజావాణిని విజయ వంతం చేయండి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి) :** పైలెట్ ప్రజావాణి ప్రాజెక్ట్‌లో భాగంగా శుక్రవారం పీసామో బలైజేశన్ సిబ్బందికి ఒక రోజు శిక్షణలో భాగంగా స్థానిక టీటీ డీసిలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రజావాణి ప్రాజెక్ట్‌లో భాగంగా గత రెండు నెలలు ఇన్ఫర్మేషన్ ఫెసిలిటి సెంటర్ల ద్వారా ప్రజల నుండి స్వీకరించిన మండల ప్రజాఫిర్యాదుల కార్యక్రమం విజ యవంతంగా మండలాల్లో కొన సాగడం జరిగిందనీ, అదే తర హాలో ఈ నెల కూడా మండల ఐఎఫ్ సి విజయవంతం చేసేం దుకు ముందుగా శిక్షణ ఇవ్వ డం జరుగుతున్నదని ఆన్నా రు.ప్రతీ ఐ ఎఫ్ సి లో కంప్యూ టర్లు ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. కిసాన్ మిత్ర, సిసి ఐ, సిపిఎం, తదితర బృందాల ఆద్వర్యంలో శిక్షణ ఇవ్వడం జ రుగుతుంది అని ఆన్నారు.పం చాయితి సెక్రటరీలు గ్రామాల్లో అవగాహన కల్పించి దరఖా స్తులు తీసుకోవాలని, దరఖా స్తులు గ్రామ లెవెల్లో ఫైల్ చే యాలనీ ఆన్నారు.

**పబ్లిక్ హియరింగ్ (పిఎచ్)ని ర్వాహణలో సహకరించాల్సిన అంశాలు :** పబ్లిక్ హియరింగ్ సజావుగా సాగేందుకు సహాయపడాలి ప్రతి హియరింగ్కు ఒక బీఆర్పీ (బిఆర్ పి) ఉండటం, డెస్క్ 2 వద్ద హాజరై, ఫిర్యాదు దారులు తమ డేటాను తనిఖీ చేయిం చుకునే ప్రక్రియలో సహాయం చేయాలి.డెస్క్ 4 (ఎగ్జిట్ డె స్క్) వద్ద ఇద్దరు సీనియర్ వీ ఆర్పీలు (విఆర్ పి లు) ఏర్పా టు చేయాలి వారు ముందుగా ఫిర్యాదులు నమోదు చేయడంలో సహాయం చేసిన వారే కావాలి. ఈ డెస్క్ వారి బాధ్యతలు: పబ్లిక్ హియరింగ్ సమయంలో ఫిర్యాదులపై జిఆర్ఓ యొక్క స్పందన ప్రిసైడింగ్ అధికారి చేసిన వ్యాఖ్యలను నమోదు చేయడం.ఫిర్యాదు దారులకు తదుపరి చర్యలపై మార్గ నిర్దేశ నం చేయడం. పెసా మొబిలై జర్ల నుండి సహాయం తీసుకోవ డం,పబ్లిక్ హియరింగ్ సంద ర్భంగా ఐఎఫ్సీ డెస్క్ వద్ద సహా యం చేయాలి. సిఎస్ ఓల నుండి సహాయం తీసుకోవడం, పబ్లిక్ హియరింగ్ సజావుగా నిర్వహించడంలో సహాయపడాలి. తదితర అంశాలపై శిక్షణా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిసా న్ మిత్ర, బృందం, తదితరులు ఉన్నారు.

# మహాత్మా జ్యోతిభాపూలే జయంతి వేడుకలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** సమా జంలో అసమానతలను తొలగించడంతో పాటు బాలికా విద్యను ప్రోత్సహించి మహిళలకు సమాన అవకాశాల కొరకు పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిభాపూలే అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిభాపూలే 198వ జయంతి వేడుకలకు జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా అధికా రులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై పూలే చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన, దళిత, గిరిజన ప్రజల సంక్షేమం కోసం, మహిళలు చదువు నేర్చుకోవాలనే సంకల్పంతో విశిష్ట కృషి చేసిన మహనీ యుడు మహాత్మ జ్యోతిబాపూలే ఆచరించిన ఆశయాలను అందరం కొనసాగించాలని అన్నారు. బాలికా విద్యను ప్రోత్సహిస్తూ మహిళలు చదువుకున్నట్లయితే కుటుంబంతో పాటు దేశం అభివృద్ధి చెందు తుందని, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళల సమానత్వం కొరకు కృషి చేశారని తెలిపారు. ఆ కాలంలో బాలికా విద్య కోసం ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారని అన్నారు. అణిచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సమాజంలో సమాన స్థానం అందించేం దుకు తమ జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. కుల వివక్ష, అస మానతలను అంతం చేయాలని ఆనాడే నిర్ణయించుకుని పోరాటాలు చేశారని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించి సన్మార్గంలో నడిచేలా అందరం సమిష్టిగా కృషి చేయాలని, మహాత్మా జ్యోతిభాపూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను పెంచుతూ పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం




**బెల్లంపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభు త్వం దేశ ప్రజలపై ఆర్థిక భారాన్ని పెంచుతుంది అని నస్పూర్ మండల కార్యదర్శి మిడి వెల్లి రాజ్ కుమార్ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా పెట్రోల్ గ్యాస్ ధరలను పెంచడం పేదవాడినీ ఇంకా పేదవాడిగా తయారు చేస్తుంది బిజెపి కేంద్ర ప్రభు త్వం పెను భారాలను మోపుతూ. ఇప్పటికే 9సార్లు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం జరిగింది ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజలపై భారాన్ని మోపడం సరైనది కాదని బిజెపి వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సిసిసి ప్రశాంత్ నగర్ ఏరియాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మనస్విని, అనూష, శ్రీలత, లక్ష్మి పాల్గొనడం జరిగింది.

# జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా జ్యోతిభా పులే 198వ జయంతి



**వాంకిడి, ఏప్రిల్11(ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మొహల్కర్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే చిత్ర పటానికి పుల మాలలు వేసి నివాళులు అర్పించారు.పూలే ఆషాయా సాధన కోసం బహుజను అందరూ కృషి చేయాలని, జ్ఞానవంతమైన సమాజం నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని సమాజంలో ఏర్పడ్డ మూఢనమ్మకాలు కొన్ని చెడ్డ రుగ్మతలను పారదోరి విధంగా కృషి చేయాలని అన్నారు. ఏప్రిల్ మాసంలో నిర్వహించే మహనీయుల జయంతులను బహుజనులందరూ కలిసికట్టుగా నిర్వహించాలని పేర్కొన్నారు.అనంతరం భారతీయ బౌద్ధమసభ మండల అధ్యక్షులు సీనియర్ బౌద్ధ ఉపాసకులు జయరాం ఉప్రే, మాట్లాడుతూ వర్ణ వ్యవస్థను, బాల్య వివాలను, సతి సాహగమనాన్ని అడ్డు కోవడానికి జ్యోతిబాపూలే జీవితాంతం కృషి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాజా అధ్యక్షులు విలాస్ కోబ్రాగడే, మహాత్మా రాజేంద్ర ప్రసాద్, బిఎస్ఐ జిల్లా ఆర్గనైజర్ విజయ్ అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు హంసరాజ్, కార్యదర్శి ప్రతాప్, వర్షివాస్ కమిటీ అధ్యక్షులు ప్రశాంత్, నాయకులు రోషన్, శివాజీ, విట్టల్, నాగసెన్ రావు శ్యామ్ లహూజి దుర్గం, బౌద్ధ ఉపాసకులు పాండు జి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ కల.. నెరవేరిన వేళ

- మధ్య తరగతి యువకుడుమట్టిలో మాణిక్యం
- కన్నవారికలలను నెరవేర్చిన వేళ
- అడ్డంకులను అధిగమించి కొలువు సాధించి
- ఉన్నత ఉద్యోగమే లక్ష్యంగా సాగిన సాయి కమల్
- ప్రతిభ పాటవాలకు పట్టం
- సాయి కమల్ సాధించిన తీరుకు పలువురి ప్రశంసలు



**బోథ్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రానికి చెందిన కరిపే మల్లేష్ కుమారుడు సాయి కమల్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో సత్తా చాటి కలల కొలువు సాధించారు. రాష్ట్రస్థాయిలో 113 వ ర్యాంకు సాధించి ఔరా అనిపించారు. ఈ ఈ క్రమంలో శుక్రవారం గ్రూప్ వన్ లో మెరిసి ప్రతిభను చాటి కొలువు సాధించడం పట్ల పలువురు ప్రశంసించారు. ముఖ్యంగా సాయి కమల్ నిర్మల్ జిల్లాలోని బైంసా లో మిషన్ భగీరథ ఏ ఈ ఈ గా పనిచేస్తున్నారు. సాయి కమల్ చిన్నప్పటినుంచి ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తూ పదవ తరగతి పలు పరీక్షలలోను ఉత్తమ మార్కులను సాధించి చదువులమ్మ పుత్రుడిగా పేరు తెచ్చుకున్నారు. హైదరాబాదులో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసి మిషన్ భగీరథ ఏ ఈ ఈ పనిచేస్తున్నారు. అంతేకాకుండా అక్కడితోనే ఆగకుండా ఒకవైపు ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తూ మరోవైపు కలల కొలువు కోసం కష్టపడి సాధించిన లక్ష్యం. ముఖ్యంగా ఉన్నత ఉద్యోగం సాధించి కన్నవారి కలలను నెరవేర్చాలని తపన ఎన్ని అడ్డంకులు ఎదురైనా సాధించిన తీరుకు శభాష్ అంటూ పలువురు ప్రశంసిస్తున్నారు..

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి) :** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయు డు జ్యోతిబాపూలే అని కాంగ్రె స్ పార్టీ నాయకులు గిమ్మసం తోష్, గుడిపల్లి నగేష్ అన్నారు. జ్యోతి బాపూలే జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మార్గదర్శకాలతో ఆదిలాబాద్ పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్లు అ ర్పించారు. అంటరానితనం, కు ల వివక్షను రూపుమాపటం కో సం పూలే అలుపెరుగని పోరా టం చేశారన్నారు. మహిళలకు విద్యా హక్కుతో పాటు బాల్య వివాహాలను అరికట్టడానికి పూలే తన జీవితాంతం కృషి చేశారని తెలిపారు. పూలే జీవి తం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయ కమని ఆయన అడుగు జాడ ల్లో ప్రతి ఒక్కరం నడవాల్సిన అవసరముందని సూచించా రు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ కుమా ర్, బూర్ల శంకరయ్య,రాజేశ్వర్, పోశెట్టి, శ్రీరాం,రమేష్,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

- జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలి
- జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో మనం నడవాలి
- వెనుకబడిన కుల వర్గాల కోసం పోరాడిన సమరయోధుడు జ్యోతిరావు పూలే




**గద్వాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్11:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మరియు ఆయన మాట్లాడుతూ..విద్యను ఆయుధంగా చేసుకుని అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే కుల,లింగ వివక్షకు తావులేకుండా సమానత్వం,విద్యా,హక్కుల పరిరక్షణ ద్వారానే బహుజనుల వెనుకబడిన వర్గాల కోసం మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవల్ని గుర్తుంచుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బీచుపల్లి,టవర్ ముక్బాల్, గంజిపేట రాజు, శ్రీరాములు, తిరుమలేష్, ఎండి.మాజ్, ముని మౌర్య, అంజి, జగన్,వెంకటేష్, ప్రవీణ్,చిన్న,కామేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- జిల్లా న్యాయమూర్తి రాజేష్ బాబు
- అంబేద్కర్ మహిళా పక్షిపాతి
- లీగల్ సర్వీస్ సెక్రటరీ జి సబితా
- అంబేద్కర్ అందరి వాడు
- బార్ అధ్యక్షుడు రవికాంత్ రావ్






**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు.శుక్రవారం జిల్లా కోర్టు కాంప్లెక్స్ ప్రాంగణంలో రాజ్యాంగ నిర్మాత, దళిత వర్గాల ఆశజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి రాజేష్ బాబు జ్యోతి వెలిగించి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం పోరాడిన విప్లవకారుడని రాజ్యాంగ నిర్మాత విమోచకూడని అందుకే ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు.

ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం చేసే అవకాశం ఉన్నా పీడిత వర్గాల విముక్తి కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని,తన కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో ఉందని తెలిసినా కూడా అణగారిన వర్గాల విముక్తి కోసమే తన ప్రయాణం సాగించిన త్యాగధనుడని అన్నారు.హక్కులు, అధికారమే కాకుండా జీవన విధానం గురించి కూడా లోతుగా ఆలోచించిన అంబేద్కర్ ను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వాతంత్రానికి పూర్వం దేశంలోని బహుజనుల ప్రజల హక్కుల కోసం,అంటరానితనం నిర్మూలన, కుల నిర్మూలన కోసం పోరాటం చేసి స్వాతంత్ర పోరాటంలో బహుజనులు,ప్రజలు కలిసి రావాలంటే వారికి హక్కులు దక్కాలంటూ ఎన్నో పోరాటాలు చేసి హక్కులను సాధించిన యోధుడు అంబేద్కర్ కొన్ని వర్గాలకు చెందిన వాడు కాదని అందరికీ చెందిన వాడని అన్నారు.

**- బాబా సాహెబ్ అంబేద్కర్ మహిళా పక్షపాతి:**

- జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి బి.సబిత మహాత్మ జ్యోతిబా పూలే చనిపోయిన ఏడాది తర్వాత పుట్టిన అంబేద్కర్ పూలేను గురువుగా భావించి ఆయన చూపిన బాటలో బహుజనులు, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారని,దేశంలో సగభాగమైన మహిళలకు విద్యా,ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లను కల్పించిన అంబేద్కర్ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కావాలని హిందూ కోడ్ బిల్లు పెడితే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించినందుకు నిరసనగా మంత్రి పదవికి త్యాగం చేసి మహిళల హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు.

**- అంబేద్కర్ అందరివాడు**

**- బార్ అధ్యక్షుడు లక్ష్మీకాంతరావు**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను కొన్ని వర్గాలకే పరిమితం చేస్తూ చూడడం అవగాహన రాహిత్యమే అని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీకాంతరావు అన్నారు.దేశంలోని మెజారిటీ ప్రజలకు అంబేద్కర్ గురించి అవగాహన లేకపోవడం వల్లే ఆయనను కొన్ని వర్గాల ప్రతినిధిగా చూస్తున్నారని అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని ప్రపంచమంతా వర్గ సమానతలు ఉంటే మన దేశంలో వర్గ సమానతలతో పాటు కుల అసమానతలు కూడా ఉన్నాయని,నిజం చెప్పాలంటే కుల సమానతల వల్లే వర్గ అసమానతలు ఏర్పడ్డాయని మన దేశం కన్నా ఘోరమైన అసమానతలు అణచివేత బానిసత్వం ఉన్న దేశాలు కూడా వాటి నుంచి విముక్తి పొందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్జీలం, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది,కక్షిదారులు పాల్గొన్నారు.

## కాలువలు ఇలా.. సాగునీరు పారేదెలా?

- పిచ్చి మొక్కలతో నిండిన కాల్వలు - చివరి ఆయకట్టుకు చేరని సాగు నీరు
- కాలువల్లో పూడిక తీయాలి - రైతుల వేడుకోలు




**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని మెట్ట ప్రాంతానికి జీవనాధారమైన మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కాలువలలో చెత్త చేదారం,పిచ్చి మొక్కలు పెరగి ఆయకట్టుకు సాగునీరు ముందుకు వెళ్ళక రైతులు సాగునీరుకు ఇబ్బందులు పడుతున్నారు. కాలువలలో పిచ్చి మొక్కలు,పిచ్చి చెట్లు, గుర్రపుడెక్క పెరిగి ఆయకట్టుకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చివరి దశలో ఉన్న పంటలకు నీరు సరిగా అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కాల్వల్లో పెరిగిన చెట్లతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని, అన్నదాతలు సక్రమంగా తమ పొలాల్లో పంటలు పండించాలంటే వర్షాలు రావాలి,జలాశయం నిండాలి ఆ నీరు కాలువల ద్వారా పొలాలకు చేరాలి అయితే జలాశయాల్లో పుష్కలంగా నీరున్నా కాల్వలు పిచ్చి మొక్కలు, చెత్త చేదారం తో నిండి పోవడంతో పొలాలకు సాగు నీరు చేరే అవకాశం కనిపించడం లేదు.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే కాలువలు మట్టి, గడ్డి,గుర్రపు డెక్కలతో నిండిపోవడంతో నీరు ముందుకెళ్లక చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం ప్రస్తుతార్థకంగా మారింది.ప్రభుత్వం, సంబంధిత అధికారుల అలసత్వం వల్ల సాగు కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో పాటు చిత్తాచెదారంతో కాల్వలు నిండిపోయి కాల్వల రూపురేఖలు మారిపోతున్నాయని, దీంతో నీరు చివరి ఆకట్టుకు చేరుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- కాలువలను శుభ్రం చేయాలి**

ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారం,కంప చెట్లను,గుర్రపు డెక్కను వెంటనే తొలగించి చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కొనసాగుతున్న మట్టి తవ్వకాలు

- ముమ్మరంగా సహాయక చర్యలు - టర్నల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి




**నగర్ కర్నూల్, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోనీ ప్రమాద ప్రదేశంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు,ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్ బి సి టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో మట్టి తవ్వకాలు కన్వేయర్ బెల్ట్ ద్వారా టన్నెల్ లోపల భారీ మొత్తంలో ఉన్న మట్టిని బయటకు తరలింపుకు సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నాయని టిబిఎం భాగాలను కత్తిరించే పనులు,స్టీలు ను బయటకు తరలించే పనులు,ఊట నీటిని బయటకు తరలించే పనులు వేగంగా జరుగుతున్నాయని,సహాయక బృందాలు నిర్విరామంగా టన్నెల్ లోపల సహాయక చర్యలు కొనసాగుతున్నాయని,ప్రభుత్వ విపత్తు నిర్వహణ విభాగం,రెస్క్యూ టీములు,టన్నెల్ నిపుణుల సమన్వయంతో,అత్యాధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు.సమావేశంలో ఆర్మీ,ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి,దక్షిణ మధ్య రైల్వే,హైడ్రా అధికారులు సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య , ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి,జేపీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### విశ్రాంత ఉద్యోగస్తుల
## సంఘంలో జ్యోతిబాపూలే జయంతి



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయం రాధా క్రిష్ణ భవన్లో శుక్రవారం విశ్రాంత ఉద్యోగులు జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు ప్రసంగిస్తూ పూలే 1827,ఏప్రిల్ 11 న మహారాష్ట్ర లోని సాతారా జిల్లా లో జన్మించారని,భారతదేశం లో గౌతమ బుద్ధుడి తరువాత సాంస్కృతిక,సామాజిక సమానత్వ విప్లవానికి నాంది పలికిన తొలి దార్శనికుడని, అజ్ఞానులను జ్ఞానవంతులుగా చేయాలనే ఆలోచనతో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.నిమ్న జాతులలో విద్య లేనందున జ్ఞానం లేకుండా పోయిందని, జ్ఞానం లేనందున నైతికత లేకుండా పోయిందని, నైతికత లేనందున ఐకమత్యం లేకుండా పోయిందని,ఐకమత్యం లేనందున శక్తి లేకుండా పోయిందని,శక్తి లేనందున నిమ్న జాతులవారు అణచివేతకు గురయ్యారని,ఇన్ని అనర్థాలకు విద్య కారణమని ప్రజలకు తెలియజెప్పి తన ఆధ్వర్యంలో అన్ని కులాలవారు చదువుకునేలా వందలాది పాఠశాలలు నెలకొల్పడం తో పాటు స్త్రీ విద్య కోసం భార్య సావిత్రి భాయ్ పూలే ను పాఠశాలకు పంపి చదివించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది సమాజానికి ఎంతో సేవ చేసిన మహా వ్యక్తి అని అన్నారు.స్త్రీ పురుష, లింగ వివక్ష,కుల బానిసత్వాల పై అలుపెరుగని పోరాటం చేస్తూ సామాజిక రుగ్మతల్ని నిర్మూలించడానికి గులాంగిరి,పూణే సత్య శోధక సమాజ నివేదిక,తృతీయ రత్న,చత్రపతి శివాజీ వంటి రచనలు చేసినారని,మానవ ప్రస్థానంలో సత్యం సమానత్వము అనేవి రెండు ప్రాథమిక సూక్తులని,అణగారిన ప్రజలు అభివృద్ధి చెండడానికి ఇవే ప్రాతిపదికలని భావించి దానికి అనుగుణంగా పనిచేసారని,సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారతదేశనికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని ఈ దేశానికి అందించినారని వారు 1890 నవంబర్ 28 న కన్నుమూసారని,వారి సేవలు చిరస్మరణీయమని తెలిపినారు.ఇదే రోజు మహాత్మా గాంధీ సతీమణి స్వతంత్ర సమరయోధురాలు కాస్తూర్బా గాంధీ జన్మదినం అయినందున వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు.కష్టర్భా గాంధీ తన భర్త మహాత్మా గాంధీ నేతృత్వంలో అనేక స్వాతంత్రోద్యమాలలో పాల్గొని,దక్షిణాఫ్రిక ప్రవాస భారతీయుల జీవన పోరాటంలోనూ, భారత స్వాతంత్రోద్యమంలోనూ భర్త మహాత్మా గాంధీతో పాల్గొని నిర్బంధాలను ఎదుర్కొన్నారని తద్వారా స్త్రీమూర్తులకు ఆదర్శమయ్యారని తెలిపినారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి వెంకట షెట్టి, యుగంధర్ రెడ్డి, ప్రభాకర్, సంజీవగౌడ్, శ్రీనివాసులు, పాండురంగయ్య ,పాపిరెడ్డి, బాలస్వామి, పోల శ్రీనివాసులు, ప్రసాద్, జానకి రాములు, విష్ణుమూర్తి, విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే సేవలు సమాజానికి మార్గదర్శకం

- జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ - జ్యోతిబాపూలే జీవితం అందరికీ ఆదర్శం - ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి






**నగర్ కర్నూల్, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)** మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి ఎమ్మెల్సీ కూచకు ళ్ల దామోదర్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కూచకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబాపూలే అని,కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా సంఘ సంస్కర్తగా సేవలందించారని, సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావ్ పూలే అన్నారు.వారి త్యాగాల ఫలితంగానే సమాజంలో నేడు అనేక మార్పులు వచ్చాయని, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జ్యోతి బాపూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని, ఆడపిల్లలు చదువుకోవాలని, చదువు వల్లనే ఈ సమాజంలో ఆడపిల్లలకు భరోసా, గౌరవం ఉంటుందని భావించి ఆ రోజుల్లోనే స్త్రీ విద్య కొరకు విశేష సేవలు అందించారన్నారు.జ్యోతి బాపూలే తన భార్యను మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తయారుచేసి మహిళా విద్యకు పాటుపడ్డారని నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలు గుర్తుంచుకోవాలన్నారు. కుల వివక్ష,లింగ వివక్ష లేకుండా ప్రస్తుతం అందరి జీవనం కొనసాగుతోందని వారు చూపిన దారిలో నడుచుకోవాల్సిన అవసరం ఉందని,వ్యక్తిగత జీవితాలను సమాజం కోసం త్యాగం చేసి నలుగురికి ఉపయోగపడే విధంగా మంచి పనులు చేసిన ప్రతి ఒక్కరు మహనీయులుగా కీర్తించబడుతున్నారన్నారు. సుమారు 200 వందల సంవత్సరాలకు పూర్వం సమాజంలో అంటరానితనం,విద్య వంటి ఎన్నో సాంఘిక దురాచారాలను అప్పట్లోనే ఎదుర్కొని, ప్రత్యేకించి మహిళా విద్య, అంటరానితనాన్ని రూపు రూపుమాపేందుకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు.మహాత్మా జ్యోతిబాపూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని, మహాత్ముల జీవిత చరిత్రలను తెలుసుకొని వారి అడుగు జాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ అమరేందర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి కాజా నజీం ఆలీ అఫ్సర్, డి.ఎస్.పి శ్రీనివాసులు, బీసీ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు కార్యక్రమానికి హాజరై మహాత్మ జ్యోతిబాపూలే చిత్ర పటానికి మాలలు వేసి వేసి నివాళులర్పించారు.

## కందూరులో అంబలి కేంద్రం ఏర్పాటు



**అడ్డాకుల, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలం కందూరు గ్రామంలో కీర్తిశేషులు ఉప్పల హనుమయ్య, కీర్తిశేషులు ఉప్పల పుష్పమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు ఉప్పల శ్రీకాంత్, ఉప్పల రమేష్ లు శుక్రవారం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కారెడ్డి సుదర్శన్ రెడ్డి, గంగపురి యాదవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ కాటవరం శంకర్, గ్రామ పెద్దలు శ్యాంసుందర్ రెడ్డి, ఆకుల కృష్ణయ్య, రవీందర్, మారుతి, నాగరాజ్ గౌడ్, రామకృష్ణ, ఆర్టీసీ మన్యం, ఆంజనేయులు గౌడ్, నేరటి కొమ్మ మల్లేష్, బొంబాయి బుచ్చి, జంగం శ్రీను, జంగం రవి, చిన్న గౌడ్, తిరుపతి నాయక్, రవి నాయక్, వడ్డే రాజు, శేఖర్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

**(ప్రజా జ్యోతి) వంగూర్ ఏప్రిల్ 11** వంగూరు మండల పరిధిలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ఏప్రిల్ 14 నా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ వాలీబాల్ టోర్నమెంట్ జరపడం జరుగుతుంది ప్రధమ బహుమతి 10000 ద్వితీయ బహుమతి 5000 ఇవ్వడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు కొన్నింటి గణేష్ మరియు బాడీ సభ్యులు మొత్తం జరపటం జరుగుతుంది ప్రారంభోత్సవ నీకి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు గణేష్ రావు రమేష్ గౌడ్ యాదగిరిరావు హరినాథ్ , జీవ కృష్ణయ్య, ఎల్లా గౌడ్, అమిత్, షేర్ ఖాన్, ఆలూరి మల్లేష్, పురుగుల యాదయ్య, రజియా బేగం, ఎర్రోళ్ల వెంకటేష్, నందు, శ్రీశైలం, మరియు కమిటీ బాడీ తదితర పెద్దలు పాల్గొన్నారు.



## బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**(ప్రజా జ్యోతి) వంగూర్ ఏప్రిల్ 11** వంగూర్ మండలం జాజాల గ్రామానికి చెందిన బాలస్వామి గౌడ్ కు సోమవారం రోజు సాయంత్రం బైక్ ప్రమాదం జరిగింది బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలస్వామి గౌడ్ హైద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు.. బాలస్వామి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం గ్రామానికి తీసుకువస్తారని వారి కుటుంబీకులు తెలిపారు అయితే బాలస్వామి గౌడ్ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ,కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ గా అతని భార్య అలివేలు వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పని చేశారు.బాలస్వామి గౌడ్ బైక్ ప్రమాదంలో చనిపోవడం బాధాకరం అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఏప్రిల్ నెలలో పోషణ పక్షం..

**– అంగన్వాడి టీచర్ అంబాల విజయ ఆధ్వర్యంలో**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం అంగన్వాడి మొదటి కేంద్రంలో అంగన్వాడి టీచర్ అంబాల విజయ పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 8వ తారీకు నుండి 22వ తారీకు వరకు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మొదటగా వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రత అన్నం తినే ముందు తిన్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రపరుచుకోవాలని పిల్లలకు తల్లులకు సూచించారు గర్భవతులకు సరైన ఆరోగ్యం పోషణ గురించి తెలియజేస్తూ విటమిన్స్ ఐరన్ కాల్షియం ఎక్కువగా ఉండే పండ్లు పాలు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని మొలకెత్తిన విత్తనాలను తినాలని తెలిపారు ప్రతి నెల క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని గర్భిణీ స్త్రీలకు వెయ్యి రోజులు చాలా ముఖ్యమైనవిగా గుర్తించాలని యోగా లాంటి వ్యాయామం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని ప్రసవించిన అనంతరం బాలింతలు గంటలోపు పిల్లలకు ముర్రు పాలు పట్టించాలని ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయని తెలిపారు 7 నెలల పిల్లలకు అన్నప్రాసన చేసిన తర్వాత తల్లిపాలతో పాటు మెత్తటి ఆహారాన్ని ఇవ్వాలని పిల్లల వయస్సు పెరిగే కొద్దీ కొలత గిన్నె తో ఆహారాన్ని అందించాలని మొక్కకు రోజు నీరు ఎంత అవసరమో పిల్లలకు ప్రతిరోజు సమతుల్య ఆహారం అంతే అవసరం ఉంటుందని జీరో నుండి ఐదు సంవత్సరాల వయసు వరకు పిల్లలను ప్రతి నెల అంగన్వాడీలో బరువులు తీయించాలని అంగన్వాడి సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అంబాల విజయ ఏ ఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు అంబాల రూప అంబాల జమున పంగ మరియు అంబాల సుమలత అంబాల సుకన్య ఆయా పిల్లలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే నివాళులర్పించిన యూత్ కాంగ్రెస్ నాయకులు..



**దామెర, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** మహాత్మ జ్యోతిరావు పూలే కు దామెర యూత్ కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సూచనలతో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు దామెర మండల అధ్యక్షుడు నల్ల సుధాకర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే కు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల సుధాకర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జన బాంధవుడు సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్యం స్ఫూర్తి ప్రదాతగా జ్యోతిబాపూలే నిలిచారు జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కార్యదర్శి దామెర రతన్, పోలేపక ప్రశాంత్, బాగాది రమేష్, దామెర సతీష్, సిలువేరు అనిల్, సిలువేరు రణధీర్, గోవింద్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- తల్లిపాల ప్రాముఖ్యత పోషక విలువలు
- పోషణ-పక్షం కార్యక్రమంతో పిల్లలకు బాలింతలకు పిల్ల తల్లులకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం
- అంగన్వాడి టీచర్ సుకినే మాలతి





**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** పిల్లలు పోషకాహారం తింటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు అంగన్వాడీ టీచర్స్ సుకినే మాలతి ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ. పౌష్టికాహారం పిల్లలు, బాలింతలకు 1000 ప్రాముఖ్యతను తెలియ చేసామని తల్లిపాలు ప్రాముఖ్యత 6 నెలలు దాటిన పిల్లలు పోషకాహారం తీసుకోవాల్సి జాగ్రత్తలపై పోషణ పక్షం చిత్రపటం వేసి అంగన్వాడి పిల్లలకు మరియు బాలింతలకు పిల్ల తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**– రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం అమ్ముకోవాలి**

**– ఏపిఎం దేవానంద్**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఏపిఎం దేవానంద్ అన్నారు. శుక్రవారం మండల లోని కొత్త కొండలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకేపీ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతుల ధాన్యంకు ప్రభుత్వ మద్దతు ధరను వర్తిస్తుందని అన్నారు., రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. అమ్మిన 48 గంటలలో రైతులకు డబ్బులు చెల్లిస్తామన్నారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ సుమలత, , సీసీ సదానందం, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జి వివో ఏ సోనీ, అధ్యక్షురాలు కోతి తిరుపతమ్మ, తారమ్మ, రైతులు కొమురయ్య ప్రభాకర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి

**– చిన్న పిల్లల వైద్య నిపుణులు శ్రీదేవి**



**చెన్నారావుపేట (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 11 :** చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం వన్‌లో ఆర్,బి,ఎస్,కే, వారి ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య అధికారి శ్రీదేవి హాజరై మాట్లాడుతూ చిన్నపిల్లలను ఎలక్ట్రానిక్ వస్తువుల నుండి, మరియు సెల్ ఫోన్ల వాడకానికి దూరంగా ఉంచాలని వారు అన్నారు, పిల్లలకు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తినిపించాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జూలేక, అంగన్వాడి టీచర్ పి. విజయలక్ష్మి, మరియు తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలి

**టిడిపి పరకాల నియోజకవర్గ బాధ్యుడు కందుకూరి నరేష్**



**ఆత్మకూరు, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** నూతన రేషన్ కార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలని టిడిపి పరకాల నియోజకవర్గ బాధ్యుడు కందుకూరి నరేష్ డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల అప్లికేషన్ తీసుకొని ఆన్లైన్ ప్రక్రియ చేసిన తర్వాత కూడా జిల్లా కలెక్టర్లు, స్థానిక తహశీల్దార్లు రేషన్ కార్డుల పై క్లారిటీ ఇవ్వకపోవడం దురదృష్టకరం, గ్రామ పంచాయతీ సెక్రటరీలు ఫోన్లు చేసి, కొత్త రేషన్ కార్డుకు అప్లికేషన్ చేసుకున్న వారికి సమాచారం ఇస్తూ, మీకు ఇదివరకు మీ తల్లిదండ్రులతో కార్డు ఉందా ఉంటే మీరు అందులో నుండి మీ పేరును డిలీట్ చేసుకుంటేనే మీకు కొత్త రేషన్ కార్డు ఎంట్రీ అవుతుందని చెప్పడం జరుగుతుంది, కానీ దీనికి తెలిసిన విధంగా పంచాయతీ సెక్రెటరీ స్థానిక ఎమ్మార్వో గారిని ద్వారా సమాచారం అడగగా డిలీట్ చేసిన తర్వాత కొత్త రేషన్ కార్డు అప్రూవల్ వస్తుందో.. రాదో.. మాకు కూడా తెలియదు అందుకే మేము కూడా ఎవరికి గట్టిగా చెప్పడం లేదని స్థానిక ఎమ్మార్వో తెలుపడం బాధకరమైన విషయం అన్నారు. గతంలో జరిగిన విషయం కూడా వారికి ఒకటి విన్నవించడం జరిగింది. ఒక వ్యక్తి తన రేషన్ కార్డులో పేరు డిలీట్ చేస్తే కొత్త దానిలో ఎంటర్ అయితే గత ప్రభుత్వంలో చేసుకున్న కూడా ఇప్పటివరకు ఎడిట్ ను ఎంటర్ చేసే ఆప్షన్ లేక ఆ వ్యక్తి అటు కాకుండా ఇటు కాకుండా అసలు రేషన్ కార్డు లేని వ్యక్తిగా అయిపోయాడని గౌరవ ఎమ్మార్వో గారికి వివరించడం జరిగింది. దీనిపై పూర్తి సమీక్ష సమావేశం నిర్వహించి కలెక్టర్‌తో లేదా పౌరసరఫరల శాఖ మంత్రితో చర్చించిన తర్వాత దీనికి ఒక సులభమైన మార్గాన్ని తీసుకువస్తారని ఆశిస్తున్నాం. ఒక గ్రామంలో ఒక వ్యక్తి మరణిస్తే వారిని మరణ సర్టిఫికెట్ ద్వారా ఓటర్ నమోదు రేషన్ ద్వారా తీసివేయడం జరుగుతుంది. ఏ విధంగా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన తర్వాత పాత రేషన్ కార్డు నుంచి ఆటోమేటిక్గా ఎడిట్ చేయవచ్చు కదా నీపై మీరు కొంచెం పూర్తిస్థాయిలో పునరాలోచించి ప్రజలు ఇబ్బందులకు కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నది

- మండల అబ్జర్వర్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి..
- టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి..
- హనుమకొండ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్..




**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం కు మండల అబ్జర్వర్. అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనిమిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. గత పది ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ఆ ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ. ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గొర్రె మహేందర్.దామెర గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ఠాగూర్ రామ్ సింగ్ ,మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదం, మాజీ ఉపసర్పంచ్ గొర్రె కొమురయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సాతూరి ప్రభాకర్, మాజీ వార్డు సభ్యులు కడారి రాజేందర్, సాతూరి సదానందం, గొర్రె సదానందం, మాజీ వార్డు సభ్యులు మద్దె రాములు లక్ష్మణ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు భీమ్ రాజ, మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, గోడిశాల యాదగిరి గౌడ్, పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్,మహిళా అధ్యక్షురాలు సుష్మ రెడ్డి, ఎస్సీ సెల్. అధ్యక్షులు రత్నాకర్ ఓ బి సి మండల అధ్యక్షులు గోడిశాల నరేష్, కాంగ్రెస్ నాయకులు శనిగారపు వెంకటేష్, సీనియర్ నాయకులు పాక రమేష్, కందుకూరి రమేష్ చారి,గోడిశాల అర్జున్ గౌడ్, వెంకన్న, కుమార్, శ్రీకాంత్, సుబ్బు రజనీకాంత్, గడిపి నాగరాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు మొదలగున వారు పాల్గొన్నారు.

### అంధకార సమాజానికి వెలుగుని చూపిన

# సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే

- మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి
- సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్



**చెన్నారావుపేట (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 11 :** చెన్నారావుపేట మండల కేంద్రంలో జాగృతి విద్యానికేతన్ స్కూల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే 1947వ సంవత్సరంలో దేశంలో అక్షరాస్యత 11 శాతం మాత్రమే, అంటే సమాజంలో సుమారు నూటికి 89% మందిని చదువుకు దూరం పెట్టడం జరిగింది, ఇలా చదువుకు దూరం చేయబడిన వారిలో అత్యధికంగా దళిత బహుజన కులాలకు సంబంధించిన వారే ఉండేవారు నాటి సమాజం పట్ల నిజాయితీ దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరికి అర్థం అవుతుంది, దళిత బహుజన కులాల ప్రజలను స్త్రీలను చదువుకు దూరంగా ఉంచేందుకు అత్యంత తీవ్రమైన ఆకాంక్షలను శతాబ్దాల పాటు కొనసాగించారు. భారతదేశంలోని మొదటి ఉపాధ్యాయుడిగా నిలిచారు మహాత్మ జ్యోతిరావు పూలే సామాజికవేత్త సంఘ సేవకుడు విద్యాసంస్థలను స్థాపించి భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలిచారు. ఇలాంటి మహనీయుల జయంతులు వర్ధంతిలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో టీచర్స్ దేవి, శిరీష, కవిత, రేణుక, రాధిక, సృజన తదితరులు పాల్గొన్నారు.

### సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

# భావి తరాలకు సైతం మార్గదర్శకులు

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ తూర్పు ఏప్రిల్ 11ప్రజాజ్యోతి :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిజెపి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు కోమాకుల నాగరాజు మరియు మండల బిజెపి అధ్యక్షులు విప్ప సుధాకర్ ఆధ్వర్యంలో కాశీబుగ్గ, దేశాయిపేట లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళులర్పించిన వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్.

**అనంతరం వారు మాట్లాడుతూ...** బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే. సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళులర్పించి, పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, మాచర్ల దీన్ దయాల్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగికర్ అనిల్, అధికార ప్రతినిధి సాగర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు సతీష్, శ్రీనాథ్, బిజెపి నాయకులు కోట సతీష్, ప్రభాకర్ గుప్తా, ప్రభాకర్, కందుకూరి శ్రీనివాస్, మల్లికార్జున్, ప్రభాకర్, రాఘవాచారి మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి**



**రాయపర్తి, ఏప్రిల్ 11 ,ప్రజా జ్యోతి :** బిజెపి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుంది. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకుపోవ దానికి, అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకై అందరూ ముందుకు రావాలి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి. రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరి పైనా ఉంది అని పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్ మాజీ టీపీసీసీ కార్యదర్శి ముఖ్య నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపర్తి మండలం లోని ఆరెగూడెం, కొలన్ పల్లి, జయరాం తండాలలోజై బాపు జై భీమ్ జై సంవిదాన్ మండల పార్టీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి మాట్లాడు తు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.జై బాపు.. జై భీమ్..జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి గ్రామములో కలియ తిరిగి గ్రామ రచ్చ బండ ఆవరణలో రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించి చెప్పడం జరిగింది. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌జ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందని అన్నారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుటకు, పౌరులందరికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలతో కూడిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను, అంతస్తులోను, అవకాశములోను సమానత్వ మును చేకూర్చుటకు, అందరిలో వ్యక్తి గౌరవాన్ని, దేశ సమగ్రతను, తప్పక తీసు కొచ్చే సౌభ్రాతృ త్వాన్ని పెంపొందిం చుటకు సత్యనిష్ఠా పూర్వకంగా తీర్మానించుకుని, రాజ్యాంగ పరిషత్ 1949వ సంవత్సరం నవంబరు 26వ తేదీన ఆమోదింపబడి, చట్టబద్ధం చేయడం జరిగింది అన్నారు. భారత రాజ్యాంగన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, వెంకటేష్, సురేందర్ రావు కోటేశ్వర్ మహమూదు. రియాజ్, అఫ్రోజ్, ఫెరోజ్, మండల పార్టీ నాయకులు, ఆరెగూడెం, కొలన్ పల్లి, జయరాం తండా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన రోడ్డు ప్రమాదం

**– పలువురుకి గాయాలు**





**భీమదేవరపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** మండలంలోని కొత్తపెల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడగా డ్రైవర్ పరార్ అయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలం లోని కొత్తపల్లి గ్రామ శివారులో పెనురోడ్డు ప్రమాదం తప్పింది. గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై వెళ్తున్న కారును మరొక కారు వెనుక నుండి వేగంగా ఢీకొట్టడంతో కారు పల్టీలు కొట్టి పక్కనే పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వెనుక నుండి కారును బలంగా ఢీ కొట్టిన మరొక కారు డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. ప్రమాదంలో రెండు కార్లు దెబ్బ తిన్నాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## బరిగతో బాధిన ప్రవేటు పంతులమ్మ, పాప వొంటిపై వాతలు..



**పర్వతగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రములోని లయోల (ఇంగ్లీష్ మీడియం) హైస్కూల్ లో పర్వతగిరి గ్రామానికి చెందిన రూపాని సాయికుమార్ వర్షినిల కూతురు లిప్సిక(5) ఎల్ కేజి చదువుతుంది. రోజులాగానే శుక్రవారం ఉదయం స్కూలుకు వెళ్లిన లిప్సిక ను చిన్నపిల్ల అని చూడకుండా టిచర్ రమ కట్టేతో గట్టిగనే కోట్టడంతో ఒళ్లంతా వాతలు వచ్చాయి. ఇదే విషయాన్ని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు, మేనమామ అయిన ఉపేందర్ కు తెలుపగా స్కూలుకు వెళ్లి యాజమాన్యాన్ని అడిగితే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని, చిన్న పిల్లను కొట్టడం ఏంటని ప్రశ్నిస్తే కొట్టిన టీచర్ వెళ్ళిపోయింది రేపు వచ్చాక రండి ఎం జరిగిందో మీకే అర్థమవుతుంది అనడంతో వాపోయిన మేనమామ గతంలో ఒకటి రెండు సార్లు ఇలా జరిగినా కానీ యాజమాన్యానికి చెప్పిన ఏలాంటి స్పందిన లేదని అన్నారు. ప్రైవేటు యజమాన్యంపై అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. లయోలా స్కూల్ యాజమాన్యం వివరణ : చిన్నపిల్లని కొట్టడం చాలా తప్పు గతంలో మేము టీచర్లకు అందరికీ చిన్న పిల్లల్ని కొట్టొద్దని టీచర్ పేరెంట్స్ మీటింగ్ లో కూడా చెప్పాము. ఆయన గాని కొడుతున్నారు. రేపు రండి మాట్లాడుకుందాం అని చెప్పి విద్యార్థిని మేనమామకు చెప్పడం జరిగింది. మళ్లీ ఇంకోసారి ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకుంటాం అన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తిదాయకం

- పూలే ఆశయ సాధన కోసం కృషి చేస్తాం
- స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త



**రాయపర్తి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని కొలను పెల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడుతు జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని ఆయన జీవితం ప్రజలందరికీ స్ఫూర్తి డాయకం అన్నారు. స్త్రీ విద్య కోసం అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్రావు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, రాగన్న గూడెం మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మద్దెల వెంకటేష్ పాల్వంచ కోటేశ్వర్ మండల పార్టీ ముఖ్య కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు నివాళులర్పించి,దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

## పాపయ్య పేట గ్రామంలో చలివేంద్ర ప్రారంభోత్సవం

**చెన్నారావుపేట ఏప్రిల్11 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి.రాజు ఏర్పాటు చేసిన చలివేంద్రంని ఎంపీడీవో.శ్రీవాణి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయడం జరిగింది. పాపయ్య పేట ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి వాటర్ సమస్యలు ఉండకూడదని అని.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీవో, డి ఈ ,ఏఈ ,స్పెషల్ ఆఫీసర్లతో.వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి. మాట్లాడడం జరిగింది వాటర్ సమస్యలు తెలియజేయడం మరియు వాటర్ సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. నెక్కొండ బ్లాక్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్. మాజీ వార్డ్ మెంబర్ మేడి సంతోష్. జిల్లా నాయకులు కన్నం సందీప్. ధన సింగ్. మాజీ వార్డ్ మెంబర్ చెన్నూరి స్వామి. కంచ అశోక్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో బయ్యారం మండలంలో సేవ కార్యక్రమాలు




**బయ్యారం, ఏప్రిల్ 11. ప్రజా జ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు బయ్యారం మండలంలో విస్తరిస్తున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతు జంపాల పిచ్చయ్య (85) మృతి చెందారు.వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ,రుద్ర సేవా సమితి,రుద్ర ఫ్రెండ్స్ యూత్ తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కేజీల బియ్యం ఆ కుంటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిబాపూలె

తుంగతుర్తి, ఏప్రిల్ 11,(ప్రజా జ్యోతి):
సమాజంలోని అట్టాడగువర్గాలకు సమన్యాయం కావాలంటే సామాజిక న్యాయం తోటే సాధ్యం. అని నమ్మి సాధన కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిబాపూలే అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు



గుండగానీ రాములు గౌడ్ అన్నారు.తుంగతుర్తి మండల కేంద్రంలో పూలె జయంతి సందర్బంగా పార్టీ శ్రేణుల తో కలిసి ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసినివాళి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాజుల యాదగిరి,గోపగాని శ్రీనివాస్,గోపగాని రమేష్,బొంకూరి శ్యామ్, కొండగడుపుల వెంకటేష్,బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్, మల్లి ఖార్జున్,రాంబాబు,గోపగాని వెంకన్న,నల్లబెల్లి వెంకన్న, బొంకూరి మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కాంటాలు ప్రారంభించాలి

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, ఏప్రిల్ 11,(ప్రజా జ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద ప్రారంభించిన ఐకెపి కేంద్రాలలో ఇప్పటివరకు కాంటాలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలతో రైతన్నలు హరిగోశ పడుతున్నారని, వెంటనే కాంటాలు ప్రారంభించాలని బిఆర్ఎస్ మండల పార్టీ



అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని కోరారు. తుంగతుర్తి మండలం రామన్నగూడెం తండాలో ఐకెపి కేంద్రం వద్ద రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. తడిసిన దాన్యాన్ని సైతం మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా రైతులను ఆదుకోవాలని కోరారు.కల్లాల వద్ద రైతులకు ధాన్యం రాసులమీద సరిపడా పట్టాలను సప్లై చేయాలని, గన్ని బస్తాలను సరిపడా కేంద్రాలకు చేరావేసి త్వరగా కాంటాలు ప్రారంభించి మిలర్లకు చేరావేసే విధంగా అధికారులకు ప్రభుత్వం ఆదేశాలివ్వాలని అన్నారు. గత వానకాలం కాంటావేసిన సన్నదాన్యానికి బోనస్ బకాయి ఉన్న రైతులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ యాసంగి పంటలో కొనుగోలు చేసి సన్న దాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ కలిపి ఒకే సారీ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గాజుల యాదగిరి. అంగోతు నరేష్. మాజీ సర్పంచ్ కాంతమ్మ రాములు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుక్యా ధర్మ, సేవ్య, వీరు,రవి తదితరులు రైతులు పాల్గొన్నారు.

## వెంపటి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

తుంగతుర్తి, ఏప్రిల్ 11,(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని వెంపటి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ... గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. పుట్టిన పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి, వివరించారు.



మహిళలకు కిషోర బాలికలకు రక్తహీనత గురించి వివరించడం జరిగినది. అంగన్వాడికి వచ్చే పిల్లలకు ప్రతి రెండు గంటలకు ఒకసారి ఆహారం అందించాలని అలాగే బాలామృతాన్ని కూడా అందించడం వలన పిల్లలు సాధారణ బరువును వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వసంత, స్వరూప రాణి, ఉమా మహేశ్వరి, ఆయాలు రేణుక, సుజాత, రజిత, గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యశోధక్ సమాజ్ స్థాపనే లక్ష్యం

### ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి

### మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి

గరిడేపల్లి,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):
సత్యశోధక్ సమాజ్ స్థాపన లక్ష్యం సమాజములో ఉన్న అణగారిన కులాలకు



విద్యను అందించడమని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా, జె.ప్రసన్నకుమారి అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలను చైతన్యం చేసి,చదువు ద్వారానే భవిషత్తు ఉంటుందని తెలిపి,మొట్ట మొదటిగా సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పించి ఆమెను టీచరుగా తీర్చిదిద్దిన ఘనత జ్యోతిబాపూలేకె దక్కుతుందన్నారు.సత్యశోధక సమాజం ద్వారా చైతన్య పరుస్తూ ప్రజలలో ఉన్న బానిసత్వాన్ని మూఢనమ్మకా లను పారద్రోలిన సంఘసంస్క ర్త మహాత్మా జ్యోతిబాపూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, సతీష్,శైలజ,శ్రావణ్, విష్ణు, డా,కందుల శివకృష్ణ,శాంతి ప్రియ,దామ్ల,మల్లిఖార్జున్ రెడ్డి,రమేష్,శ్రీను పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు

నల్గొండ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):
విద్య, మహిళల బలోపేతానికి మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే సాధించిన ఘనత దేశానికి మార్గదర్శకమైందని, చదువు కోసం, మహిళల సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని అన్నారు. సామాజిక ఉద్యమకారునిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా, అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే సేవలు నేటి సమాజం ఆచరిస్తున్నదని అన్నారు. జ్యోతిబాపూలే చేసిన సేవలను నేటి విద్యార్థులకు, చిన్న పిల్లలకు అధికారులు, సామాజికవేత్తలు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి చదువుకునేలా ఒక్కొటి 200 కోట్ల రూపాయలతో "యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను" రాష్ట్రవ్యాప్తంగా స్థాపిస్తున్నదని, ఇందులో భాగంగానే



నల్గొండ జిల్లాలో 6 పాఠశాలలు మంజూరయ్యాయని, ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు ఉంటారన్నారు. మూడో విడత దేవరకొండకు కుడా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మంజూరయ్యిందని తెలిపారు. కష్టపడి చదవటం తప్పా, చదువుకు దగ్గరి దారులు లేవని, అందువల్ల విద్యార్థులు బాగా చదవాలని, ప్రతి ఒక్కరు జ్యోతిబాపూలేని ఆదర్శంగా తీసుకొని బాగుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు



మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. సమానత్వం లేని కాలంలో "సత్యశోధక సమాజాన్ని" ఏర్పాటు చేసి సమానత్వానికి కృషి చేశారన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, సంఘసంస్కర్తగా సేవలందించారని తెలిపారు. స్వాతంత్రం సాధించి 79 సంవత్సరాలైనప్పటికీ ఇంకా సమాజంలో కుల వివక్షత, రెండు గ్లాసుల విధానం అక్కడక్కడ అంటరానితనం ఉందని,వీటిని రూపుమాపేందుకు, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన,కుల వివక్షత, మహిళ విద్యకు కృషి చేసిన జ్యోతిబాపూలే మహనీయుడని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని, ఆనాటి పరిస్థితులు, నేటి పరిస్థితులు వేరైనప్పటికీ, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విషయంపై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే విద్య ప్రాముఖ్యతను విస్తరింప చేశారని, ప్రత్యేకించి మహిళల విద్యకు కృషి చేశారని, వర్ణ వ్యవస్థ నిర్మూలనకు, అణగారిన కులాలను పైకి తీసుకువచ్చేందుకు తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ, చక్రధర్ తదితరులు మాట్లాడారు. అడిషనల్ ఎస్పీ రమేష్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవ, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు కార్యక్రమానికి హాజరై మహాత్మ జ్యోతిబాపూలేకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కాగా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు మహాత్మ జ్యోతిబాపూలే గొప్పతనాన్ని తమ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆహుతులకు తెలియజేశారు.

## ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మి ఆడపిల్లల పట్ల వివక్షత చూపించవద్దు

### దేవరకొండ శాసనసభ్యుడు బాలు నాయక్

### గర్భిణీ స్త్రీలు ఎట్టి పరిస్థితులలో సిజేరియన్ ప్రసవాలకు వెళ్లకుండా, సాధారణ ప్రసవం చేయించుకోవాలి

### గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

నల్గొండ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):
ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మి లని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపించవద్దని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండలో పోషణ పక్షోత్సవాలలో భాగంగా "పోషణ జాతర" అమ్మ పోషణ- బిడ్డ



లాలన అన్న అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 50,60 సంవత్సరాలకు పూర్వం ఆస్పత్రులు అంతగా లేని సమయంలో 90% పైగా సాధారణ ప్రసవాలు అయ్యేవని, ఆ కాలంలో బాగా కష్టపడి పనిచేసేవారని, ప్రస్తుతం ఎలాంటి శారీరక శ్రమ లేకపోవడం, సాంకేతికత పెరిగినందున అందరూ సిజేరియన్ ప్రసవాల వైపు వెళుతున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఎట్టి పరిస్థితులలో సిజేరియన్ ప్రసవాలకు వెళ్లకుండా, సాధారణ ప్రసవం చేయించుకోవాలని, డాక్టర్లు సైతం తల్లి, బిడ్డ ప్రాణాలకు ఇబ్బంది ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ చేయాలని, లేదంటే సాధారణ ప్రసవాలు చేయాలని కోరారు. గర్భిణీ స్త్రీలు వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇందుకు పౌష్టికాహారాన్ని తీసుకొవాలని ,వారు బలంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డలు పుడతారని తెలిపారు. ముఖ్యంగా నువ్వులు, బెల్లం,పల్లి, మిల్లెట్స్ ఆహారం తీసుకోవడం, ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తినాలని చెప్పారు. అలాగే కాలానికి అనుగుణంగా లభించే పండ్లు తినాలని, తల్లిపాలు సర్వరోగ నివారిని అని తల్లి పాలకు మించింది లేదని, ప్రతి గర్భిణీ స్త్రీ దీన్ని దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యంగా ఉండి ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనివ్వాలని, రెగ్యులర్గా డాక్టర్ తో పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ టాబ్లెట్స్ వాడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, మహిళలకు, చిన్న పిల్లలకి ఇస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలకు ఉన్న అవకాశాలు ఎవరికి లేవని, ఆడ పిల్లలు ఇంటికి మహాలక్ష్మి లని, ఆడవారికి ప్రస్తుతం అంగన్వాడీలతో పాటు ,పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని, వీరందరికీ సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని చెప్పారు. దేవరకొండ నియోజకవర్గానికి మరో 5 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ భావితరాలను ప్రపంచానికి తీసుకువచ్చే గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. డాక్టర్ల సలహాలను, సూచనలు పాటించాలని, పుట్టే బిడ్డ పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, పోషకాహారంపై దృష్టి పెట్టాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవద్దని, ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడ, మగ ఇద్దరూ సమానమని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపించవద్దని, కడుపులో ఉన్న బిడ్డను బ్రతకనీయాలని పిలుపునిచ్చారు. దేవరకొండ ప్రాంతంలో గర్భిణీ స్త్రీలు, మహిళల రక్తహీనతను దృష్టిలో ఉంచుకొని వారు ఇబ్బందులు పడకుండా





ఉండేందుకుగాను పౌష్టికాహారం పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ శాలిని, డాక్టర్ విజయ, తదితరులు మాట్లాడారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఏపీ డి శారద, హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ నుండి వచ్చిన డాక్టర్ రష్మీ, ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ ,ఎంపీడీవో, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల నుండి అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జిల్లా కలెక్టర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషణ కిట్లను అందజేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కౌమర బాలికలను ఉద్దేశించి ఏర్పాటుచేసిన స్టాల్స్, మిల్లెట్స్ వంటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## సమాజానికి ఒక కొత్త మార్గాన్ని చూపిన వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే

### ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, ఏప్రిల్ 11,(ప్రజా జ్యోతి):
సమాజంలో మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు బలహీన వర్గాలకు మహాత్మా జ్యోతిబా పూలే కొత్తదారి



చూపారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు ఘనంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి అన్నారు. భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి బీజం మొదటి మహెూన్నతుడు మహాత్మా జ్యోతిబా పూలే అనే చెప్పారు.పూలేను తన ఉద్యమ గురువుల్లో ఒకరిగా మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావించారన్నారు.స్త్రీలపై నాడున్న కట్టుబాట్లను ఉల్లంఘిస్తూ మహిళల మహెూద్ధరణకు కృషి చేశారన్నారు.జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వక పోవడానికి ఆయన అభ్యంతరం చెప్పిన గొప్ప మేధావి అన్నారు.సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని గ్రహించిన పూలే స్త్రీ విద్యాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమని బలంగా విశ్వసించారన్నారు.ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రి బాయిని పాఠశాలకు పంపిన గొప్ప వ్యక్తి అన్నారు. బావ సారు పెద్ద కలవారందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి సమాజానికి ఒక కొత్త మార్గాన్ని చూపాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేష్ కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు కిషన్ రావు, సుంకరి జనార్ధన్,జై భీమ్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, దాసరి శ్రీను, కొమ్ము జోహార్,పెద్ద బోయిన అజయ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, కొండ రాజు,కలకోట్ల మల్లేష్, గంగ రాజు,అనూక్,పాల్వాయి నాగరాజు, గుండగాని మహేందర్, సుధాకర్, సంకినేని రమేష్,మంగళపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ వారి సహకారంతో మణికంఠ భక్త బృందం సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ సర్పంచ్





వెంకటరత్నం బాబు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లుగా తెలిపారు. 1200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ బత్తిని హనుమంతరావు దేవాలయ కార్యదర్శి చల్లారా మూర్తి ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య సహాయ కార్యదర్శి సురభి నరసయ్య ,మణికంఠ భక్త బృందం సభ్యులు రావెల్లి కృష్ణారావు చౌదరి, తూముల ప్రసాద్ గురుస్వామి, నిధుల పురం శ్రీను గురుస్వామి, తమ్మన వెంకట నాగ అవతారం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి ,గజ్జి సోమేశ్వరరావు, ఓరుగంటి శ్రీను భక్తులు పాల్గొన్నారు.


## మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**గత 15 ఏళ్లుగా అన్నదాన కార్యక్రమం**

**అయ్యప్ప జన్మదినం రోజున అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనలు**

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):
అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని మణికంఠ స్టోరి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు





చేశారు. ఈ సందర్భంగా మణికంఠ స్టోర్స్ నిర్వాహకులు అరవపల్లి మణి నాగేందర్ మాట్లాడుతూ... హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గత 23 సంవత్సరాలుగా పట్టణంలో షాప్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో గత 15 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్పస్వామి జన్మదినోత్సవం రోజు సుమారు వెయ్యి మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నట్టుగా తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న మణికంఠ స్టోర్స్ ను పట్టణ ప్రజల ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో అర్వపల్లి మణి నాగేందర్, శ్రీదేవి, కూతురు రాగమాలిక, వంగవీటి గురునాథం, నల్లపాటి శ్రీను, తాళ్లూరు వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాస్ ,కందిబండ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు కందిబండ నాగేశ్వరరావు, బోనగిరి నాగేశ్వరరావు, అర్వపల్లి నాగేశ్వరరావు, మంగారావు, రాంబాబు, రాంబాబు, నారాయణ, లాల్, పద్మ, జ్యోతి,కుమారి తదితర లు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

## – సాంఘిక బహిష్కరణలు విధించే వీడీసీలపై కఠిన చర్యలు: కలెక్టర్ స్పష్టీకరణ






**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేడ్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేయగా, రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, సామాజిక రుగ్మతలను, దురాచారాలను పారద్రోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో అణగారిన వర్గాలకు తగిన గౌరవం దక్కాలంటే విద్యతోనే సాధ్యం అని గుర్తించిన పూలే, విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారన్నారు. ప్రత్యేకించి బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పి ప్రత్యేక కృషి కొనసాగించారని గుర్తు చేశారు. అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలన్నదే పూలే అభిమతం అని, ఆ దిశగా తుది వరకు తన కృషిని కొనసాగించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో పయనిస్తూ, పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్ర గురించి, వారు సమాజ అసమానతలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాల గురించి తెలుసుకోవాలని సూచించారు. మహనీయులను స్మరించుకుంటూ వారి ద్వారా ప్రజలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం అధికారకంగా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోందని అన్నారు. పరస్పర సమన్వయంతో మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటూ జిల్లాను ఆదర్శంగా నిలుపుదామని ఆయా సంఘాల ప్రతినిధులకు సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లవేళలా చొరవ చూపుతామని, ఎలాంటి సమస్య ఉన్న తనను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.


**సాంఘిక బహిష్కరణలు విధిస్తే కఠిన చర్యలు**

కాగా, జిల్లాలోని పలు ప్రాంతాల్లో గ్రామాభివృద్ధి కమిటీల పేరిట సాంఘిక బహిష్కరణలు విధిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అలాంటి వీ.డీ.సీలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పూలే జయంతి వేదిక ద్వారా స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి వీ.డీ.సీలు కృషి కొనసాగిస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండదని, అందుకు భిన్నంగా వీడీసీ ముసుగులో చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పూనుకుంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. సాంఘిక బహిష్కరణ ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్ తో ఒకటి రెండు రోజుల్లోనే చర్చించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టేలా చూస్తామని అన్నారు. సాంఘిక బహిష్కరణలు వంటి రుగ్మతలకు వ్యతిరేకంగా వివిధ సంఘాలు కూడా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో ఇంకనూ అక్కడక్కడ నెలకొని ఉన్న వివక్షతను రూపుమాపేందుకు పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదిలాఉండగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారికి అందించే ఈ.డబ్ల్యూ.సీ పత్రాలను సమగ్ర విచారణ జరిపి అర్హత కలిగిన వారికి మాత్రమే మంజూరు చేసేలా ఆర్డీఓలు, తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. బీ.సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం విషయంలో నెలకొని ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలిగేలా ప్రత్యేక చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, పూలే కృషిని కొనియాడారు. దాదాపు 200 సంవత్సరాల క్రితం అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం వెరువకుండా పూలే నాటి సాంఘిక దురాచారాలను తుదముట్టించేందుకు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. ముఖ్యంగా అణగారిన వర్గాలు, శూద్రులు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా తీవ్రంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను స్థాపింపజేశారని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆలోచనలకు ప్రభావితమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలేను తన గురువుగా ప్రకటించారని తెలిపారు. పూలే ఆశయాలు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, 57 వేల ఉద్యోగ నియామకాలు జరిపిందని, హాస్టల్ విద్యార్థులకు గణనీయంగా డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, యువత స్వయం ఉపాధి కోసం పెద్ద



ఎత్తున రాయితీతో కూడిన రుణాలు అందించి వారు ఎంపిక చేసుకునే యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. పూలే వంటి మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ వారి ఆశయాల సాధన కోసం కృషి చేసినప్పుడే మన జీవితానికి కూడా సార్థకత చేకూరుతుందన్నారు. కాగా, ఈ కార్యక్రమానికి ముందు వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల మహాత్మా పూలే విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు గైని గంగారాం, బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్, మాడవేడి వినోద్ కుమార్,రవీందర్, బంగారు సాయిలు, రాజేశ్వర్, బుస్సాపూర్ శంకర్, పెద్ది రాములు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే.. అంతే సంగతి! కల్వర్టు వద్ద పొంచి ఉన్న ప్రమాదం



**రుద్రూర్ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** కోటగిరి నుంచి అంబం మీదుగా వర్ని వెళ్లే దారిలో నిజాంసాగర్ డీ28 కెనాల్ వద్ద రోడ్డు మలుపు ప్రమాదకరంగా ఉంది. అక్కడ ఎవరైనా ఆదమరిస్తే ప్రమాదానికి గురికాక తప్పదు. క్రింది ఆయకట్టు వరకు నిజాంసాగర్ సాగునీరు వెళ్లేందుకు రోడ్డు మధ్యలో గతంలో ఈ బ్రిడ్జి నిర్మించారు. ఇది ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఈ కాలువకు రెండు వైపుల రక్షణ గోడలు ఏర్పాటు చేసినప్పటికీ కొన్ని శిథిలావస్థకు చేరి మరికొన్ని ప్రమాదానికి గురై కాలువలో పడిపోయాయి. దీంతో అక్కడ ప్రయాణం ప్రమాదరకంగా మారింది. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో వాహన చోదకులు దగ్గరకు వచ్చే వరకూ అక్కడ రోడ్డు మలుపు ఉన్నట్లు కనిపించదు. కోటగిరి మండలం నుంచి అంబం గ్రామం మీదుగా వర్ని మండలానికి ఈ రహదారిలోనే వెళ్తే త్వరగా చేరుకోవచ్చునని నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మూల మలుపు వద్ద రక్షణ గోడలు లేక పోవడంతో ఎక్కడ ప్రమాదానికి గురికావాల్సి వస్తుందోనని వాహన చోదకులు హడలిపోతున్నారు. రోడ్డు మూల మలుపులో ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ ఇరిగేషన్, ఆర్అండ్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు, వాహన చోదకులు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేసి, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

## పిట్లంలో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి



**పిట్లం ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి** పిట్లం మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ సర్కిల్ వద్ద శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిట్లం మండల శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిభా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి సందర్భంగా జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దఫెదర్ రాజు సంఘం సభ్యులతో కలిసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు నీల కంటి సంతోష్ మాట్లాడుతూ.. పూలే గారు నవభారత నిర్మాణానికి నాంది పలికిన సామాజిక దర్శనికుడు. అట్టడుగు వర్గాల, పీడిత వర్గాల ప్రజల కోసం పోరాడిన మహనీయుడు. విద్యతోనే సమాజం మారుతుందని గుర్తించారు. దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆకుల లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు చిప్ప శివ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రెమ్ బాలరాజు, లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ శపథం రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు విజయ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సా గౌడ్, మనోహర్ రామ్ లోక,నవీన్, కరీం, బాబా గౌడ్ బీసీ సంఘం సభ్యులు అఫ్రోజ్, సాయి కిరణ్, హనుమాన్లు, రోహన్, బాలరాజు, ప్రవీణ్, దయానంద్, మహిపాల్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్‌లో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి




**కామారెడ్డి జిల్లా బీర్కూర్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి )ఏప్రిల్ 11** సామాజిక విప్లవానికి నాంది పలికిన మహాత్మా పూలే డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ భారత దేశంలో మనిషిని మనిషి గా చూడ నిరాకరించిన అసమాన కులవ్యవస్థ నిర్మూలన కొసం పోరాడి తన జీవితాంతాన్ని త్యాగం చేదిన తొలి సామాజిక విప్లవ దార్శనికుడు మహాత్మ జ్యోతి రావు పూలే అని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ కొనియాడారు. పూలే 199 వవ జయంతి ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రము లో ని అంబేద్కర్ భవన్ లో దళిత బహుజన ఫ్రంట్ ,(డిబిఎఫ్) అధ్వర్యంలో శుక్రవారంనాడు మహాత్మాపూలే,సావిత్రి బాయి,డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ,జగ్జీవన్ రామ్ ల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ సామాజిక విప్లవానికి నాంది పలికిన పూలే బాటలో ప్రయాణించాలన్నారు. బాలికలకు,అతి శూద్రులకు పాఠశాలలు పెట్టి విద్య ను నెర్పి విద్య చైతన్యాన్ని కి పునాదులు వేశారన్నారు. విద్య ను ఆయుధంగా మలిచారన్నారు. మహాత్మా పూలే ను పాధర్ ఆఫ్ ఇండియన్ రివల్యూషనరీ అని డాక్టర్ అంబేద్కర్ కొనియాడారని గుర్తు చేసారు. బానిసత్వం, అధిపత్యానికి వ్యతిరేకంగా ఎస్సీఎస్టీ బిసి మైనారిటి లు ఐక్యంగా రాజ్యాధికారం కొసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి రవి,ఉపాధ్యాయులు కొటగిరి మల్లి కార్జున్ ,ఉపాధ్యాయులు యాకయ్య,ఖలిల్,అజిద్ పవార్, సిపిఐ జుక్కల్ నియోజకవర్గ కార్యదర్శి సురెష్ ,పర్శారామ్, యువజన సామాజిక కార్యకర్తలు డాక్టర్ బాలకృష్ణ, రాహుల్ యాదవ్, అంగన్ వాడి టిచర్ శివ జ్యోతి, దళిత నేత మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచినటువంటి గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి

### – ఏం సిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ డిమాండ్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 11.** కేంద్ర ప్రభుత్వము పెంచిన వంట గ్యాస్ ధరలను మరియు పెట్రోల్ డీజిల్ పై పెంచిన రెండు రూపాయల ఛార్జీలను వెంటనే తగ్గించాలని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎం సి పి ఐ యు) కార్యదర్శి జబ్బర్ డిమాండ్ అయన మాట్లాడుతూ కేంద్రములోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు మేము అధికారంలోకి వస్తే గ్యాస్ ధరలు పెంచము నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తాము అని వాగ్దానము చేసినారని అంతేకాకుండా కరెంటు చార్జీలు పెంచము కానీ ఈనాడు కరెంటు చార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ఇచ్చిన వాగ్దానాలను తప్పినారని అన్నారు అంతే కాకుండా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ద్రోహం చేస్తూ వర్క బోర్డు బిల్ ను సవరణ చేసి ముస్లిం ప్రజానీకానికి ద్రోహం చేసిందని దానికి రాష్ట్రంలో ప్రభుత్వం బిల్లు పాస్ కావడానికి మద్దతు పలికిందని ఇది ద్రోహం చేయడమేనని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే గ్యాస్ పై పెంచిన 50 రూపాయలను తగ్గించాలని కరెంటు చార్జీలను తగ్గించాలని డీజిల్ పెట్రోల్ పై పెంచిన రెండు రూపాయల ఛార్జీలను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసన్నపల్లి గ్రామసంఘ సమావేశంలో వివిధ అంశాలపై చర్చ



**రాజంపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని బసన్నపల్లి గ్రామంలో గ్రామసంఘ సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. సమావేశంలో కిషోర్ సంఘాల ఏర్పాటు, పుస్తకాల నిర్వహణ, చిన్న సంఘాల లెక్కల పరిశీలన, పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కుట్టుపనులపై చర్చించారు. గ్రామ యువతకు స్వయం ఉపాధి అవకాశాల పరంగా రాజీవ్ యువ వికాస్ పథకం కింద దరఖాస్తులు చేసుకోవాలని, చిన్న స్థాయి వ్యాపారాల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా, గ్రామంలోని సంఘ సభ్యుల కోసం కామారెడ్డి %జఖీా% (ఎస్ఎస్టీ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో సురక్ష బీమా, జీవన జ్యోతి బీమా వంటి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలపై, బ్యాంకింగ్ సేవలపై, సైబర్ మోసాల నివారణపై సుదీర్ఘంగా వివరించారు. కార్యక్రమంలో సీసీ సాయిలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కౌన్సిలర్లు డి. రాజు, జె. ఆనంద్ రెడ్డి, గ్రామ మహిళలు, సంఘాధికారులు, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ స్వాముల పాదయాత్ర



**రుద్రూర్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండలం చిక్కడపల్లి గ్రామం నుండి కొండగట్టు వరకు హనుమాన్ స్వాములు పాదయాత్ర నిర్వహించారు. 15 మంది హనుమాన్ స్వాములు కొండగట్టు వరకు సుమారు 150 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 11.** సదాశివనగర్ మండలం లింగంపల్లికి చెందిన పసుపుల లింగవ్వ (89)అనే వృద్ధురాలు టీఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందినట్లు ఎస్ఐ. రంజిత్ తెలిరు. శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ లింగంపల్లి నుండి జనగామాకి లింగవ్వ ఆర్టీసీ బస్సులో వెళ్లి, బస్సు దిగి ఆమె వెళు తుండగా బస్సు ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడిందని, చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 11** ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి భూంపల్లి సంగయ్య, మరియు కామారెడ్డి మండల అధ్యక్షులు పడిగ రాజు, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కులో మహాత్మ జ్యోతిబాపూలే 199 జయంతి

**కామారెడ్డి జిల్లా బీర్కూర్ రిపోర్టర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 11**



మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా బీర్కూర్ బిజెపి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్ నాయకులు హనుమాన్లు బసవరాజు సాయిబాబా మైత్రి సాయిలు గణేష్ నాయకులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహణ



**రాజంపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిబా పూలే198వ జయంతిని గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ, మహానుభావుల జీవితాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. మహాత్మ పూలే వంటి మహనీయుల ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడంలో పూలే గారి కృషి అనన్యమైనదని, వారి స్ఫూర్తితోనే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సిబ్బంది పాల్గొని పూలే ఆశయాలను స్మరించుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)
ఐకెపి ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలం చాట్లపల్లి, మునిగడప గ్రామాలలో సోమవారం ఏ యం సి చైర్మన్ నరేందర్ రెడ్డి, ఏపియం కిరణ్ కుమార్, ఏవో వసంత రావు ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వడ్ల



కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ వడ్లకు 2320 రూపాయలు, కామన్ గ్రేడ్ వడ్లకు 2300 రూపాయలు ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. మరియు ప్రతి వడ్ల కొనుగోలు కేంద్రంలో సన్న కారు వడ్ల కొనుగోలు కూడా ఉన్నదని, సన్న వడ్లకు అదనంగా బోనస్ రూ. 500 రూపాయలను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, చాట్లపల్లి మాజీ సర్పంచ్ నరేష్ , మునిగడప మాజీ సర్పంచ్ బాలక్ష్మి ఐలయ్య, గ్రామ స్థాయి నాయకులు, ఏఈఓ లు కృష్ణమూర్తి, పంచాయతీ సెక్రటరీ సాయిబాబా, రైతులు, హమాలీ లు, సీసీలు దేవరాజ్, బాబు, రవి, రమేష్ రెడ్డి, అనురాధ, అంజమ్మ, చంద్రకళ, గ్రామ సమాఖ్యల అధ్యక్షురాలు కార్యదర్శి రేణుక, కళ్యాణి, నర్సమ్మ, వివోఏ సుదర్శన్, వసంత పాల్గొన్నారు.

## ఏఐతో విద్యాబోధన సులభం

### - మాస్టర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ రఘువేందర్ రెడ్డి

జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో విద్యార్థులకు బోధన చేయడం ద్వారా పాఠ్యాంశాలు సులభతరంగా అర్ధమవుతాయని మాస్టర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ పట్టోళ్ల రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ ప్రైవేట్ పాఠశాలలో ఎడోస్ సాఫ్ట్



వేర్ నిపుణునితో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బోధన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు ఏఐ ద్వారా వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో మొట్టమొదటగా ఐఐటి, నీట్, జేఈఈ తరగతులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.ఏఐ ద్వారా తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించడానికి వీలుంటుందని పేర్కొన్నారు.విద్యావ్యవస్థలో వస్తున్నటువంటి మార్పులను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎప్పటికప్పుడు అందించి నాణ్యమైన విద్యాబోధనను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## సుజలనిధి, కళావేదికలను ప్రారంభించిన ఎమ్మెల్యే హరీశ్ రావు

నంగునూరు (ప్రజా జ్యోతి )
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట చింతల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన సుజలనిధి, కళావేదికలను మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఏకశిలా ఫ్యాబ్రికేటర్స్ రాళ్ళబండి వెంకట రమణ చారి స్వంత ఖర్చులతో వీటిని నిర్మించారు.ఈ సందర్భంగా సీతారాముల స్వామి దేవాలయంలో హరీశ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట రమణ చారి ఎమ్మెల్యే హరీష్ రావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అంతకుముందు రాళ్ళబండి వెంకట రమణ చారి ఆధ్వర్యంలో సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. కళ్యాణం అనంతరం ఆలయ సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం నర్మెట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, కూతురు రాజిరెడ్డి, నాయకులు శనిగరం బాబు నాయిని రవీందర్ రెడ్డి నార్లపురం శ్రీనివాస్ నారాయణ, పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

### - ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి

జగదేవపూర్:ఏప్రిల్07(ప్రజాజ్యోతి)
రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, పేదల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ



లక్ష్యమని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం తిగుల్ నర్సాపూర్, అంతాయిగూడ, జంగంరెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేద ప్రజల సంక్షేమమని సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగా పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఏడాదన్నర కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పేద ప్రజలు కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక ప్రతిపక్షాలు అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ కింద ఎంపిక చేసి ఆ గ్రామంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికే దక్కిందన్నారు. అలాగే ప్రతి గ్రామంలో అందిస్తామని తెలిపారు. నిరుపేదలకు ఆత్మీయ భరోసా, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. మహనీయుల చరిత్రను గొప్పతనానికి ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు మహేందర్ రెడ్డి, కరుణాకర్, రజిత, మహేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, రాజు, కొండయ్య, రమేష్, భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం

### షెడ్యూల్ కులాల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు మహంకాళి

సిద్దిపేట ( ప్రజా జ్యోతి )
షెడ్యూల్డ్ కులాలలోని విద్యార్థిని విద్యార్థులను



ఉన్నత చదువులు చదివేల లా ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు పొన్నమల్ల రాములు తో కలిసి మాట్లాడారు. షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థిని విద్యార్థులైన పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రం విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అన్ని వర్గాల షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు ఏప్రిల్ 10వ తేదీలోపు సొసైటీ సభ్యులను సంప్రదించాలని లేదా 9440494886, 9866362177, 9553681116. నంబర్లకు వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు పంపాలని సూచించారు. మంత్రి హరీష్ రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చేకూర్చిన నగదును ఫిక్స్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు గ్యాదరి రామస్వామి, సత్యకృష్ణ, పిట్టల సత్యనారాయణ, చంద్రం పాల్గొన్నారుజి

## కాంగ్రెస్ నాయకుల నిరసన

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్'ను అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మండల పరిధిలోని సుజాల్పూర్,తిరుమలాపూర్



గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు.జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గాంధీ,అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకుని పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిందని,రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందన్నారు.అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని గుర్తు చేశారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్,నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, మాజీ ఎంపీటీసీ మేఘమాల,%ూాజూ% చైర్మెన్ రాజు యాదవ్, తుజల్ పూర్ గ్రామ అధ్యక్షులు కలాలి అనిల్ గౌడ్, లక్ష్మీనారాయణ, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్,మోహన్ దాస్ గౌడ్, ఆంజనేయులు, సుధీర్ కుమార్ గౌడ్, ఆకుల నర్సింలు, క్రిష్ణ గౌడ్,సంజీవ, నగేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు..

## సన్న బియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం (ప్రజాజ్యోతి) 07 ఏప్రిల్,
రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశ పెట్టడం శుభపరిణామం జిల్లా



కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కొల్చారం మండలం రాంపూర్ లో సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబం సభ్యుల తో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ సోమవారం జిల్లా కలెక్టర్ సన్న బియ్యం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కొల్చారం మండలం రాంపూర్ లో విస్తృతంగా పర్యటించి సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దుర్గరాజు కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో.మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు
సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు క్షేత్రస్థాయిలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారుల స్పందన తెలుసుకోవడానికి కుల్చారం మండలం రాంపూర్ గ్రామ సందర్శించడానికి రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు.



సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారు స్వయంగా కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, తహసీల్దార్ గఫార్ మియా, ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా , ఎంపీవో కృష్ణ వేణి,డీలర్ దిలీఫ్, నాయకులు నెల్లిరాజు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ

మెదక్ (ప్రజాజ్యోతి) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం శాసన మండలి ఆవరణలో సోమవారం నాడు ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ని పి ఆర్ టి యు మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యల్ .మల్లారెడ్డి , మాజీ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షిరిగే చంద్రశేఖర్ , ఇమ్మడి సంతోష్ కుమార్ ,నరేందర్ రెడ్డి,. జనార్ధన్ , శివ కుమార్, సత్యం, హరిబాబు ,తాళ్ల శ్రీనివాస్ బిమ్లా కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు.



## ఆలయ పునర్నిర్మాణానికి రూ.10వేల విరాళం అందజేత

జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)
మండలంలోని మునిగడపలో దుర్గమ్మ ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం బీఆర్ఎస్ బీసీ సేల్ మండల అధ్యక్షుడు మామిండ్ల



శ్రీశైలం యాదవ్ రూ.10వేల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో దుర్గమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయ పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రసాద్, నర్ర స్వామి, అయిలయ్య గౌడ్, నర్ర శ్రీను, పసుల కిషన్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి రూ.10వేల విరాళం అందజేత

జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)
మండలంలోని మునిగడపలో దుర్గమ్మ ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం బీఆర్ఎస్ బీసీ సేల్ మండల అధ్యక్షుడు మామిండ్ల



శ్రీశైలం యాదవ్ రూ.10వేల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో దుర్గమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయ పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రసాద్, నర్ర స్వామి, అయిలయ్య గౌడ్, నర్ర శ్రీను, పసుల కిషన్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## వాహన ఆగడాలకు అడ్డాగా.. ఆర్టీసీ

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వాహనాల పార్కింగ్'కు అడ్డాగా మారింది.దీంతో ఆర్టీసీ ప్రాంగణంలోకి బస్సులు



రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది.బస్టాండ్ వెలుపలికి వెళ్లి దారికి అడ్డుగా వాహనాలు నిలపడంతో పాదచారులు ప్రాంగణంలోకి వెళ్లేందుకు వీలు లేక పాట్లు పడుతున్నారు.నిత్యం ప్రయాణం చేసే ప్రయాణికులు,కొన్ని రోజులుగా ఈ తంతు జరుగుతున్న పాలకులు,అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు మండిపడ్డారు.ప్రైవేట్ వాహనాలను లోపలికి అనుమతించకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

### ప్రజావాణిలో 95 దరఖాస్తుల స్వీకరణ

అధికారులను ఆదేశించిన. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )
సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద పలు సమస్యలపై అందించిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రజావాణి



కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ, ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు.
ధరణి సమస్యలు - 09,
భూ సమస్యలు-38, పింఛన్ కొరకు-05,
ఇతర సమస్యలు- 43 మొత్తం-95 దరఖాస్తు స్వీకరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, ఏవో యూనస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడవాలి

– ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్



**పూడూర్ ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి) :** పూడూరు మండల కేంద్రంలోని అంగడి చిట్టెంపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మండల ప్రజలకు ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూడూర్ బిజెపి మండల అధ్యక్షులు తుంపల్లి రాఘవేందర్, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటన్న, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ శ్రీశైలం, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు, కిషన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ చారి, పూడూర్ మాజీ బీజేవైఎం అధ్యక్షులు ఎం రాజు, బిజెపి సీనియర్ నాయకులు శేఖర్, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు సత్యనారాయణ, సుభాన్, బూత్ అధ్యక్షులు ప్రవీణ్ ,శ్రీనివాస్,మరియు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన మండల విద్యాధికారి




**పరిగి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రాథమిక పాఠశాల నజీరాబాద్ తాండా తోపాటు ప్రాథమిక పాఠశాల రంగాపూర్ పాఠశాలలను మండల విద్యాధికారి యం.గోపాల్ శుక్రవారం సందర్శించారు. ఇందులో భాగంగా ఎస్ఏ –%॥% పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థుల పరీక్ష జవాబు పత్రాలను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి ఆన్లైన్ లో వెంటనే మూల్యాంకన ఫలితాలను నమోదు చేయాలని తద్వారా ప్రోగ్రేస్ రిపోర్ట్స్ పరీక్షల తర్వాత వెంటనే విద్యార్థికి ఇచ్చేందుకు వీలుంటుందని మండల విద్యాధికారి యం.గోపాల్ అన్నారు. ఉపాధ్యాయులంతా సమయపాలన పాటించాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థులకు మంచి వాతావరణములో పరీక్షలను నిర్వహించాలని, ఎండలు ఎక్కువున్నందున విద్యార్థులకు మంచి చల్లని త్రాగునీరు పాఠశాలలో అందుబాటులో ఉంచాలని ఉపాధ్యాయులకు తెలిపారు.

## హయత్ నగర్‌లో ఘనంగా వైభవం ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు లోని కొలను శివారెడ్డి కాలనీ లో శుక్రవారం వైభవం వెజ్ నాన్ వెజ్ బిర్యానీ చికెన్ స్నాక్స్ ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి వైభవం నిర్వాహకులు విజయ రాములతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ కుంట్లూరు పరిసర ప్రాంతాల వెజ్ నాన్ వెజ్ బిర్యానీ చికెన్ స్నాక్స్ ప్రియుల కోసం ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కస్టమర్లకు స్వచ్ఛమైన రుచికరమైన ఆహార పదార్థాలను అందజేస్తూ కస్టమర్ల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు హరీష్ రామ్, అఖిలేష్ రామ్ మాట్లాడుతూ ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల టిఫిన్ కేవలం 30 రూపాయలకే అందిస్తున్నామన్నారు. చికెన్ దోశ, చికెన్ వడ, ఫిష్ ఫ్రై, చికెన్ పకోడీ, బోన్ లెస్ చికెన్, ఫిష్ తమ ప్రత్యేకత అన్నారు. ఒక్కసారి వైభవం కు విచ్చేసి తమ వెజ్ నాన్ వెజ్ వంటకాల రుచులను ఆస్వాదించి ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజక వర్గం జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్, పారందా సాయి,ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా నాయకులు పారంద మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యను ఆయుధంగా చేసుకుని అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన దార్శనీకులు మహాత్మా జ్యోతిబా పూలే



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి :** మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి సందర్భంగా హయత్ నగర్ అంబేద్కర్ ధర్నా చౌక్ వద్ద జ్యోతిబాపూలే గారి విగ్రహానికి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విచ్చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిబా పూలే చేసిన సేవల్ని గుర్తుంచుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు.అణగారిన వర్గాల కోసం ప్రతి ఒక్కరు చదువుకొని తన జ్ఞానంతో ముందుకు సాగాలని ఆలోచనతో పూలే తన జీవితాన్ని ధారపోశారని అన్నారు.మహనీయుల జయంతి లను,వర్ధంతి లను ప్రస్తుతం జరుపుతున్న నిర్వాహకులు అందరూ ఒక ఐక్యతతో ముందుకు సాగాలని కులం పరంగా విభజించే ప్రయత్నం చేయకుండా అందరు కలిసికట్టుగా వేడుకలను నిర్వహిద్దమని ఆ మహనీయుల ఆశయాలను ముందుకు కొనసాగిద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనినపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, మహనీయుల వేడుకల నిర్వాహకులు పారంద స్వామి,ఎర్ర రవీందర్, కడారి యాదగిరి యాదవ్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్, బిజెపి నాయకులు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు

వికారాబాద్ జిల్లా డిసిసి కార్యదర్శి పెంటన్న



**పూడూర్ మండలం ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి) :** పూడూరు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వికారాబాద్ జిల్లా డీసీసీ కార్యదర్శి పెంటన్న మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది అని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పుల పాలు చేసి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు పెడితే ఆ యొక్క పనులు తోనే సన్న బియ్యం పేదలకు ఇస్తున్నమని అన్నారు .ఈ విషయం తెలుసుకోకుండా కేంద్ర ప్రభుత్వం 5 కిలోలు ఒక కిలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అసత్య ప్రచారాలు చేస్తుందని అన్నారు. మరియు కేంద్ర ప్రభుత్వం సన్నబియ్యం కార్యక్రమం ప్రతి పేదవాడికియాలనుకుంటే దేశ మొత్తం ఇవ్వాలి కానీ తెలంగాణలోనే ఎందుకు ఇస్తుంది ఈ విషయం చిన్న విషయం కూడా గ్రహించకపోతే ఎలా అని బిజెపి నాయకులకు సూటిగా అడగడం జరిగింది. మరి దేశం మొత్తం ఎందుకు సన్న బియ్యం ఇవ్వడం లేదు సమాధానం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో ఒక క్వింటల్ వరికి బోనస్ 500 ఇస్తూ , రాష్ట్రంలో ఉన్న పేదలకు ఆరు కిలోల సన్నబియ్యం సుమారుగా 6000 కోట్ల రూపాయలు అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ దళారులకు అమ్మే దొడ్డు బియ్యం కాకుండా ప్రతి పేదవాడికి సన్న బియ్యం తినాలి అనే మంచి ఉద్దేశంతో బియ్యం ఇస్తుంటే సిగ్గులేకుండా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూడూరు మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు సతీష్ రెడ్డి, డిసిసి కార్యదర్శి శ్రీనివాస్, మహిళా నాయకురాలు బాలమణి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువజన సభ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో... ఘనంగా మహాత్మా జ్యోతి బాపూలే 198వ జయంతి



**పరిగి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** సమాజంలో కుల వివక్ష అంటరాని తనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బల హీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి బాపూలే 198వ జయంతిని ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో పరిగి పట్టణములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్య లేకపోతె మనిషికి జ్ఞానం లేదు జ్ఞానం లేకపోతె సంపద లేదు సంపద లేకపోతె సమాజంలో గుర్తింపు లేదు అని గొప్ప సందేశాన్ని ఇచ్చిన సంఘ సంస్కర్త బహు జనుల బతుకుల్లో వెలుగు నింపిన మహనీయుడు అణగారిన వర్గాల గొంతుక కుల కులవ్యవస్థపై పోరాడిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురువు మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహానికి పూలమాలతో ఘనంగా నిర్వహించారు. యువత పూలే మార్గంలో నడవాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, జేఏసీ జిల్లా నాయకులు ముకుంద నాగేశ్వర్, చేర్క సతయ్య రిటైడ్ టీచర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, బ్రాహ్మణ పల్లి మాజీ ఎంపిటిసి భీమా నాయక్, అంబేద్కర్ సంఘం తాలూకా నాయకులు సాలెటి వెంకట్, రాములు, శంకర్, రమేష్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గావ్ ఛలో.. బస్తీ ఛలో







**యాలాల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు భాగంగా యాలాల మండలం కమల్ పూర్ గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ గౌడ్, జిల్లా గిరిజన మోర్చా నాయకులు రమ్య నాయక్, గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు బోనప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్వాడి భవనము, బస్తీ దావకాన, పాఠశాలలను సందర్శించి, హనుమాన్ దేవాలయాన్ని దేవాలయ సభ్యులతో కలిసి శుభ్రపరిచారు. పాఠశాలలో విద్యార్థులతో మమేకమై వారి చదువుపై భవిష్యత్తుపై విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 10, 11, 12 తేదీల్లో గావ్ ఛలో.. బస్తీ ఛలో కార్యక్రమం చేపట్టామన్నారు. వక్ఫ్ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి జరగనున్న మేలుతో పాటు భవిష్యత్ లో జరగనున్న ప్రయోజనాలే ఎక్కువన్నారు. బస్తీల్లో సందర్శనలో భాగంగా ఆస్పత్రులు, దేవాలయాలు, పాఠశాల వంటి ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి లబ్ధి పొందుతున్న వారిలో కనీసం పది మందిని కలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అదే సమయంలో బూత్‌కమిటీల సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ సభ పెట్టి ప్రజా సమస్యలను స్వీకరించి వాటిపై భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామన్నారు.

## అందరికీ సమానత్వం విద్యతోనే సాధ్యం

- సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబా పూలే
- ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకం
- కులాంతర వివాహాలను ప్రోత్సహించిన మహాత్ముడు
- వీరశైవ లింగాయత్ గౌరవాధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్



**సంగారెడ్డి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి ప్రతినిధి :** అందరికీ సమానత్వం విద్యుత్ తోనే సాధ్యమని, సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిరావ్ పూలే అని, ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమని, అయన కులాంతర వివాహాలను ప్రోత్సహించిన మహాత్ముడని జిల్లా వీరశైవ లింగాయత్ గౌరవాధ్యక్షులు సిలిగంటి సిద్దేశ్వర్, జిల్లా మాజీ అధ్యక్షులు ప్రసాద్ మధు శేఖర్ లు అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 109వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలో గల మహాత్మ జ్యోతిరావు లే విగ్రహానికి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సామాజిక దార్శనికుడుగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ జిల్లా గౌరవ అధ్యక్షులు సులగంటి సిద్దేశ్వర్, నాయకులు శివరాజ్ పాటిల్, సంతోష్ కుమార్, వీరమణి, వివిధ సంఘాల నాయకులు ఆశన్న గౌడ్ , రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పెగాసిస్టమ్స్, సుశేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్ ప్రారంభం

తెలంగాణలో శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యంగా ది ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ కంపెనీ పెగాసిస్టమ్స్, సుశేన హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో ఆధునిక సౌకర్యాలతో కూడిన ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్, సమగ్ర లాక్టేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్ (సీఎల్ఎంసీ)' ను ప్రారంభించారు. ఇవి పెగాసిస్టమ్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద ఏర్పాటు చేశారు. పెగా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య, సీఎస్ఆర్ అధిపతి ధరణికోట సుయోధన్ నేతృత్వంలో ఇవి పురుడుపోసుకున్నాయి. తెలంగాణలో శిశు మరణాలు తగ్గించడంలోనూ, శిశు ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలోనూ ఒక ముఖ్యమైన ముందడుగుగా చెప్పవచ్చు. ఈ మహత్తర లక్ష్యం కోసం పెగాసిస్టమ్స్ ఇండియా సుశేన హెల్త్ ఫౌండేషన్ తో కలిసి పని చేస్తుంది. ఇది దేశవ్యాప్తంగా ప్రజారోగ్యం కోసం పని చేస్తున్న లాభాపేక్షలేని సంస్థ. ఈ భాగస్వామ్యంతో పెగా కంపెనీ ఈ ప్రాజెక్ట్‌కు జ్ఞాన సహాయం, అమలు చేయడంలో సహాయం చేయనుంది.ఈ సందర్భంగా సుశేన హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కార్యదర్శి డాక్టర్ సంతోష్ కుమార్ క్రాలేటి మాట్లాడుతూ దేశంలో అందరికి సమాన ఆరోగ్య సంరక్షణ అందించాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రతి శిశువు ఆరోగ్యంగా జన్మించడం, ఎదగడం అనే హక్కును కలిగి ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. పెగాసిస్టమ్స్, ప్రయాస్ టీమ్‌తో కలసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఒక గొప్ప ముందడుగు అన్నారు. ఈ ప్రయత్నం బలహీన స్థితిలో ఉన్న శిశువులకు మద్దతు ఇవ్వడమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, విధాన నిర్ణేతలు, కమ్యూనిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలి

– పూడూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్




**పూడూర్ ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి) :** పూడూర్ మండల కేంద్రంలోని జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ వివిధ గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాకా పూర్, తిమ్మాపూర్, గ్రామాలలో పర్యటించి జాతీయ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్నటువంటి పథకాలను ప్రతి ఇంటింటికి చేర్చాలని ఆయన అన్నారు.అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పేర్కొన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చూసి కొన్ని పార్టీలు మాపై బురదజల్లే ఆలోచనలో ఉన్నారని అన్నారు. పూడూర్ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు సతీష్ రెడ్డి ,డిసిసి కార్యదర్శిలు పెంటయ్య, శ్రీనివాస్, మహిళా నాయకురాలు బలమని ,గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాకారం ఆంజనేయస్వామి జాతర మహోత్సవం

**యాలాల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** శ్రీబాకారం ఆంజనేయస్వామి జాతర మహోత్సవం కనుల పండుగ నిర్వహిస్తున్నట్లు హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో స్వామివారి పల్లెకి సేవలు అర్చకులు హర్ష జోషి, విష్ణు జోషి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. రాత్రి 8 గంటలకు దివ్య రథోత్సవ కార్యక్రమాన్ని అశేష భక్తజన వాహిని నడుమ నిర్వహించునున్నామన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు సత్యనారాయణ స్వామి పూజలు నిర్వహించడంతోపాటు సాయంత్రం నాలుగు గంటలకు పెరుగు వసంతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో ప్రాచీన చరిత్ర గల శ్రీ బాకారమాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు ఏ కోరిక కోరిన సిద్ధిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. సనాతనమైన ఈ క్షేత్రము అతి పవిత్రమైనది అన్నారు. ఆధ్యాత్మి కార్యక్రమాలకు ఈ క్షేత్రము పేరుగాంచిందన్నారు. జాతర మహోత్సవంలో పాల్గొనే భక్తులు పవిత్రమైన మనసుతో పరిశుభ్రమైన దేహంతో శుభ్రమైన దుస్తులతో స్వామివారిని అర్చించి తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంకిరి మల్లేశం, చెన్నారం రవికుమార్, పోతుల చంద్రప్ప, చెన్నారం పకీరప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.65,60,500/- విలువ గల సియంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రిలో చికిత్స పొందిన పరిగి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల తోపాటు పరిగి పట్టణానికి చెందిన 164 మంది లబ్ధిదారులకు దాదాపు రూ.65,60,500/- విలువ గల సియంఆర్‌ఎఫ్ చెక్కులను డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి పార్థసారథి పంతులు, ఏయంసి వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, కృష్ణ, కుడుములవేంకటేష్, చిన్నా నర్సిములు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ ఫౌండేషన్ వారిచే విద్యార్థులకు ఏమోజిస్ పజిల్ గేమ్ బాక్స్ అందుచేత



**పరిగి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** శిక్షణ ఫౌండేషన్ మెంటర్ జి.రమేష్ శిక్షణ ఫౌండేషన్ వారిచే ఏమోజిస్ పజిల్ గేమ్ బాక్స్ ను ఎంపీపీఎస్.నజిరాబాద్ తండా పాఠశాలలో మండల విద్యాధికారి యం. గోపాల్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ మెంటార్ పి.కవిత అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు గౌరీ మేడం, వీణ మేడం, తస్లీం మేడం పాల్గొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ శిక్షణ ఫౌండేషన్ వారు ప్రాథమిక పాఠశాలకు అందిస్తున్నటువంటి ఈ పజిల్ గేమ్స్ ద్వారా విద్యార్థుల్లో కొత్త నైపుణ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతాయని ఆయన వివరించడం జరిగింది. అదేవిధంగా శిక్షణ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే



**యాలాల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** మహిళా విద్యకు ఆద్యుడు పూలే యాలాల మండల వ్యాప్తంగా ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతిని పురస్కరించుకొని యాలాల మండల పరిధిలోని కమాల్ పూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... మహాత్మ జ్యోతిబా పూలే సమాజంలో అనగారిన వర్గాలు అభ్యున్నతికి జీవితాన్ని అంకితం ఇచ్చిన మహా నాయకుడు అన్నారు. ఆయన ఆడపిల్లల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. సత్యశోధక సమాజం ద్వారా నిరుపేదలకు వివాహాలు జరిపించాడన్నారు. ఎన్నో పాఠశాలలు వసతి గృహాల ద్వారా అనేకమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపిన మహనీయుడన్నారు. మహిళా విద్యకు ఆంధ్రుడు పూలే అన్నారు. ఆయన చూపిన మార్గమే ఈనాటి అభివృద్ధికి మూలాధారంగా నిలుస్తుందన్నారు. సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అన్నారు.

## భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని

**ధ్వంసం చేయడం అంటే యావత్ దళితులను అవమానించినట్లే.**

**ఎమ్మార్పీఎస్, ఎం.జె.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్**

కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి

రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ధ్వంసం చేయడమంటే యావత్ భారతదేశ దళితులను అవమానించినట్లే నని ఎం. జె. ఎఫ్. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చెట్టుపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని మోరపెల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేనప్పుడు దళితులకు ఎలా రక్షణ కల్పిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాలను, దళితులను రక్షించడంలో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. తక్షణమే విచారణ చేసి దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని లేని యెడల పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు..

## అంబేద్కర్ చూపుడు వేలు నిర్వీర్యం చేసినంత మాత్రాన.మార్గం మర్వం ఖబడ్దార్

- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్

కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి ప్రతినిధి

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలును ద్వంసం చేసిన వ్యక్తులను కటినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర



అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం కోరుట్లలో పాత్రికేయులతో పేట భాస్కర్ మాట్లాడుతూ జగిత్యాల మండలం మోరపల్లి గ్రామంలో మహనీయుడు అంబేద్కర్ విగ్రహన్ని ద్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సజ్జు, మోర్తాడ్ లక్ష్మీ నారాయణ నాయకులు షాహిద్ మహ్మద్ షేక్, గాలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి**

కొడిమ్యాల,ఏప్రిల్ 07,(ప్రజాజ్యోతి):
రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రజలందరిపై ఉందని మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డిఅన్నారు.ఏఐసిసి పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని సోమవారం




మండలంలోని సూరంపేట గ్రామంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 75 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రజలందరికిపైన ఉందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ విలువను ప్రజల్లోకి మరింత తీసుకుపోవడం కోసం జైబాపు,జైభీమ్,జైసంవిధాన్ కార్యక్రమం ప్రవేశపెట్టిందని తెలిపారు.రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్,ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,కాంగ్రెస్ నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి,కడారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ విద్యలాంటి కరాటే ను నేర్చుకోవాలి

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7,ప్రజా జ్యోతి:
జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపూర్ కరాటే శిక్షకులు నవీన్ మాస్టర్ అధ్వర్యంలో సోమవారం మూడవ బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో మండలంలోని బండలింగాపూర్ గడి ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచినారని . ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకూ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజజ్యోతి ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి కోరుట్ల పట్టణ శాఖ



ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ వ్యవస్థాపనకు పునాదులు వేసిన డాక్టర్ శ్యామ ప్రకాష్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బీహారీ వాజపేయి, ఎల్ కే అద్వానీల కష్ట ఫలితంగానే ఇప్పుడు పార్టీ ఇంత బలోపేతంగా తయారయిందని అన్నారు. ప్రతి కార్యకర్త కూడా రాబోయే స్థానిక ఎన్నికలలో రాగద్వేషాలు లేకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసి ప్రతి గ్రామంలో సచివాలయంపై బిజెపి జెండా ఎగిరేలా, ప్రతి పట్టణంలో మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి మొదలగు అన్ని ఎన్నికలల్లో పదవులు బిజెపి కైవసం అయ్యేలా ప్రతి కార్యకర్త తమ బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని కోరారు. తదనంతరం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక శ్రీ సీతారామ స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో చాయ్ పె చర్చ నిర్వహించి పట్టణ కార్యకర్తల నాయకులతో పార్టీ భవిష్యత్తు కార్యచరణపై అభిప్రాయ సేకరణలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఇట్యల నవీన్, చెట్లపెల్లి సాగర్, జిల్లా నాయకులు సుదవేణి మహేష్, ఇందూరు తిరుమల వాసు, కస్తూరి లక్ష్మీనారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు సిరిమల్ల ధనంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు, జక్కుల జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు పెండెం గణేష్, మాడవేనీ నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, కంతం ఉదయ్, ఒల్లోజి నాగేష్, ఏళ్లాల నారాయణ రెడ్డి, కలాల సాయిచంద్, పోతుగంటి శ్రీనివాస్, బెక్కం అశోక్, సాడిగా మహేష్, అక్కినపల్లి వెంకటరమణ, రాధారపు సత్యనారాయణ, మిట్టపల్లి రవీందర్, పట్టణ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత 'మెగా హెల్త్ క్యాంప్' కు విశేష స్పందన

కోరుట్ల ఏప్రిల్ 07 ప్రజజ్యోతి ప్రతినిధి

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్



(ఐఎంఏ), కోరుట్ల మెట్ పల్లి ఆబ్ స్టెట్రిషియన్ అండ్ గైనకాలజిస్ట్ సొసైటీ (కెఎంఓజిఎస్) అండ్ జమాతె ఇస్లామి హింద్, వుమెన్స్ వింగ్ కోరుట్ల సంయుక్త ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని కింగ్స్ గార్డెన్ లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు విశేషంగా స్పందన లభించింది.(కెఎంఓజిఎస్) అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 1200 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ




మెగా హెల్త్ కాంప్ లో 200 మందికి రొమ్ము కాన్సర్ స్క్రీనింగ్, 100 మందికి గర్భాశయ ముఖద్వార కాన్సర్ స్క్రీనింగ్, 200 మందికి బోన్ డెన్సిటి టెస్ట్, మిగతా వారికి ఇసిజి, హెచ్ బి, షుగర్ టెస్ట్, హిమోగ్రగ్రావ్ తదితర పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు, పిల్లల వైద్యులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, గైనకాలజిస్టులు, జనరల్ ఫిజిషియన్, సర్జన్లు, ఎముకల వైద్య నిపుణులు పాల్గొన్నట్లు (కెఎంఓజిఎస్) అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డా.అనూప్ రావు, కోరుట్ల ఐఎంఏ అధ్యక్షుడు డా.రేగొండ రాజేష్, డా.పసునూరి మనోజ్ కుమార్, డా.జోత్స్న, డా.శ్రుతి, డా.జగదీష్, డా.అనురాధ జగదీష్, డా.దీప్తి, డా.అనురాధ వేణుగోపాల్, డా.మధుశ్రీ, డా.వోడ్నాల నరేష్, డా.ఇంద్రనీల్, డా.గీత ఇంద్రనీల్, డా.అమరాగ్, డా.రమేష్, డా.మహదేవ్, డా.అన్వేష్, డా.సోమేష్ తదితర వైద్యులు, జమాతె ఇస్లామి హింద్ వుమెన్స్ వింగ్ సభ్యులు, స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)
పేద, మధ్యతరగతి ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి గారు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీకి



శ్రీకారం చుట్టాడని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం అల్లిపూర్, రేగడి మద్దికుంట గ్రామాల్లోని రేషన్ షాపుల్లో సోమవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చినప్పుడు రూ.2కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చి చరిత్రలో నిలిచిపోయారని, ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించారని అన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికీ పేదల సంక్షేమం కోసం కట్టుబడి ప్రభుత్వం భరిస్తోందన్నారు. ప్రజా పాలన లో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్టు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని పేర్కొన్నారు. అప్పుల ఊబి నుండి మెల్లమెల్లగా బయటపడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, కొత్త పింఛన్లు ఇవ్వకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహించేందుకు క్వింటాలకు రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా సన్న వడ్లను పండిస్తున్నారని తెలిపారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మంజూరు ఇస్తామన్నారు.ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల వంటి స్కీములను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, ఎంపీడీవో, మండల, గ్రామ కమిటీ కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా కంతి మోహన్ రెడ్డి

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:

మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తోగిటి రాజశేఖర్ లు ఎన్నికైనట్లు



అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి గాను బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఎన్నికలు నిర్వహించమని అన్నారు. మొత్తం 137 మంది న్యాయవాదులకు గాను 135 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, జాయింట్ కార్యదర్శి గా గజేల్లి రామ్ దాస్, కోశాధికారీగా పడిగేలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి గా బిగుల్లా శంకర్, లైబ్రరీ కార్యదర్శిగా పులి నర్సయ్య లు ఎన్నికయ్యారని అన్నారు. మహిళా ప్రతినిధిగా ఆకుల మానస, కల్చరల్ కార్యదర్శిగా మెడి చెల్మలా సుమలత, సీనియర్ ఈసి మెంబర్లు గా శేఖర్, సత్య నారాయణ, నర్సాగౌడ్, జూనియర్ ఈసి మెంబర్లుగా గంగాధర్, గోపి, వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించి, అనంతరం వారికి ఎన్నికైనట్లు సర్టిఫికెట్లు ప్రధానం చేసారు.

## అప్పులు ఇచ్చిన తిరిగి ఇవ్వడం లేదని

**ఉరేసుకుని ఆత్మహత్య**

**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఘటన**

కొడిమ్యాల,ఏప్రిల్ 07,(ప్రజాజ్యోతి):
అప్పులు తీసుకున్న వారు తిరిగి ఇవ్వకపోవడం,ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల ఓ వ్యక్తి



మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన రాచర్ల ప్రకాష్(54)అదే గ్రామంలోని అద్దె ఇంట్లో నివాసం ఉ ంటున్నాడు.ప్రకాష్ వద్ద డబ్బులు తీసుకున్నవారు తిరిగి ఇవ్వకుండా తరచు ఇబ్బందులకు గురిచేయడం,ఇంటి యజమాని అద్దె ఇల్లును ఖాళీ చేయాలని తరచూ గొడవ పెట్టడం,గత రాత్రి కూడా ఇంటి యజమానితో గొడవ కావడం,ఆర్థికపరమైన ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో అద్దె ఉంటున్న నివాసంలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జూనియర్ లెక్చరర్ గా ఎంపికైనందుకు సన్మానం

చొప్పదండి ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణానికి చెందిన ఎన్నం శంకర్ జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించడంతో ఆయన మిత్ర బృందం అందరూ కలిసి సోమవారం ఘనంగా సన్మానించారు. తమ తోటి మిత్రుడు గత కొంతకాలంగా



ఎంతో కష్టపడి చదివి ఈ ఉద్యోగం సాదించడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రబృందం ఆనందాన్ని వ్యక్తం చేసారు. తను ఈ ఉద్యోగం సాధించడానికి అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల ప్రోద్బలబేనని ఎన్నం శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో దండె సత్యానందం, చేపూరి సత్య నారాయణ, ఎన్నం మునిందర్, కత్తి రమేష్, దండే లింగన్న, దండెక్రిష్ణ, దండే రాజశేఖర్, బత్తిని ప్రశాంత్, పొన్నం శ్రీనివాస్, గుర్రం సమర్ రెడ్డి, ఓల్లాల హరీష్, అనుమాండ్ల సత్యం, మంచికట్ల మల్లేశ్, కాసనగొట్టు సంతోష్, గుండేటి శివశంకర్, పిట్టల కిరణ్, ఎన్నం చంద్రమౌళి తదితరులున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో గడ్డం నర్సయ్య

కోనరావుపేట: ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి
చారిత్రాత్మక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని రాజ్యాంగ పరిరక్షణ మండల కోఆర్డినేటర్ గడ్డం




నర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు మండలంలోని నిమ్మ పెల్లి గ్రామంలో జై బాప్పు జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమంలో బాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ మాట్లాడుతు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికై 100సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటాలను ప్రజలకు వివరిస్తూ, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి రెండు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం కేటాయించి అసెంబ్లీలో పాస్ చేయించడం గొప్ప విషయమన్నారు. ఎస్సీల వర్గీకరణ సాహసోపేతమైన నిర్ణయమన్నారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42%రిజర్వేషన్ పెంచడం కోసం అసెంబ్లీ లో తీర్మానించడం, వర్గీకరణ తీర్మానం కూడా ఆమోదించడం చాలా గొప్ప నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు' షేక్ ఫిరోజ్పషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ చేర్మెన్ కచ్చకాయల ఎల్లయ్య ఉపాధ్యక్షులు ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ డైరెక్టర్లు నాగరాజు, భూషణం. అజీమ్, మల్లారెడ్డి మనోజ్ నందు గౌడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జన్మదిన వేడుకలు

**కల్లూరు ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):**
పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే 197వ జన్మదిన వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్








బాగం నీరజాదేవి,ఇతర పెద్దలు మాట్లాడుతూ మహాత్మా పూలే లాంటి వ్యక్తుల గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.పూలే లాంటి మహనీయులని యువత ఆదర్శంగా తీసుకోవాలని,కుల వ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు.కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆ రోజుల్లోనే పూలే చేసినటువంటి కార్యక్రమాలు మనందరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పూలే గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు రిటైర్డ్ ఆర్ సి ఓ మేకతొట్టి పుల్లయ్య,బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, ప్రముఖ న్యాయవాది పెద్దబోయిన రామ నర్సింహారావు,బీసీ సంఘం మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ బీసీ సంఘం యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు పరిమి భరత్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆళ్లకుంట నరసింహారావు యాస శ్రీకాంత్, ఎనుముల రాము, రాజబోయిన శ్రీను,పెద్దబోయిన శ్రీను,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి,రాయి నాగేశ్వరరావు తిప్పారెడ్డి రామనరసింహారావు ఆముదాల శ్రీను మూకర విజయరావ్, నాగిరెడ్డి,బొల్లం రామారావు,బైర్ల కాంతారావు పొన్నం వెంకటేశ్వరరావు,లాల్ సింగ్, ఆరిఫ్,బొల్లం ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఐఫోన్ (ఐవోయస్) ఉపయోగించే విద్యుత్ వినియోగదారులకు టి జి ఎన్ పి డి సి ఎల్ యాప్ సేవలు

**ఖమ్మం, సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్, ఇనుగుర్తి శ్రీనివాసాచారి .**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఐఫోన్ లో యాప్ స్టోర్ నుండి టి జి ఎన్ పి డి సి ఎల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు . విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా సాంకేతికంగా మరిన్ని అంశాలు జోడించి టి జి ఎన్ పి డి సి ఎల్ యాప్ ను రూపొందించడం జరిగిందని, వినియోగదారుల సౌకర్యార్థం 20 ఫీచర్లతో కూడిన టీజీ ఎన్పీడీసీఎల్ యాప్ సేవలు అందిస్తున్నామని చెప్పారు . ఇక నుండి ఐఫోన్ (ఐవోయస్) ఉపయోగించే వినియోగదారులు తమ నెల వారి విద్యుత్ బిల్లులు ఐఫోన్ నుంచి చెల్లించవచ్చని చెప్పారు . అలాగే 20 ఫీచర్లను టీజీ ఎన్ పి డి సి ఎల్ యాప్ లో అందుబాటులో ఉన్నా పొందుపరచబడినవి . రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్,కన్స్యూమర్ గ్రీవెన్స్ న్యూ కంప్లైంట్ , కంప్లైంట్ స్టేటస్, రి ఓపెన్ సెల్ఫ్ రీడింగ్, పే బిల్స్, బిల్ హిస్టరీ, ఆన్ లైన్ పేమెంట్ హిస్టరీ, కొత్త సర్వీస్ స్థితి, లింక్ ఆధార్ అండ్ మొబైల్, డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులెటర్,కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి,పేరు , లోడ్ మార్పు గురించి,పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్, టారిఫ్ డీటెయిల్స్, ఎనర్జీ సేవింగ్ టిప్స్, సేఫ్టీ టిప్స్,ఫీడ్ బ్యాక్, మై అకౌంట్,వినియోగదారుల బిల్లు సమాచారం ,వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు కాంటాక్ట్ ఆజ్, తెలిపారు.

## సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు



లు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంఘసంస్కర్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త, రచయిత అనగారిన కులాల ప్రజలకు సమాన హక్కులు పొందెందుకు సత్య సమాజ్ (సత్య అన్వేషకుల) సంఘమును స్థాపించిన సంస్కరణల ఉద్యమాలలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా అన్ని మతాలు మరియు కులాలు ప్రజలు ఈ సంఘంలో భాగంగా కావచ్చు ఇది అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసింది అని అనేకమైన గొప్ప మార్పుల దిశగా జ్యోతిరావు పూలే పరిగణించబడ్డాయని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఏఐసీసీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,టీపీసీసీ సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు ,కామేపల్లి పిఎసిఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, షేక్ రషీద్ కార్పొరేటర్లు రాపర్తి శరత్,లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ నగర అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, శంకర్ నాయక్, గడ్డం వెంకటయ్య, బండి నాగేశ్వరరావు,యాసబోయిన శ్రీశైలం, కాళంగి కనకరాజు, సంపటం నరసింహారావు, కిలారి వెంకటరమణ,షేక్ గౌస్ పాషా, ఆప్ ఎఎంసీ మార్కెట్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మహ్మద్ ఫజల్, షేక్ రజీ భాయ్,బొమ్మ ఉదయ్, బలుసు లక్ష్మి,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆకలి తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే ఎమ్మెల్యే మట్టా.

### గిరిజన కుటుంబంలో సన్న బియ్యంతో భోజనం చేసిన ఎమ్మెల్యే.

**సత్తుపల్లి ఏప్రియల్11(ప్రజా జ్యోతి)**
కనీ విని ఎరుగని రీతిలో తెలంగాణ రాష్ట్రం లో రేషన్ లబ్ధిదారులకు దొడ్డు బియ్యం తప్ప వేరే బియ్యం రావని,దొడ్డు బియ్యానికి పరిమితమైన నేపథ్యంలో ఊహించని రీతిలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే నిరుపేదల కోసం ఆలోచించి వారు తినే విధంగా కార్యరూపం దాల్చి లబ్ధిదారులు అనుకూలంగా ఉండే విధంగా సన్నబియ్యాన్ని ప్రవేశ పెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం ఒకటో వార్డులో గల గుడిపాడు రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యాన్ని లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన సోదరుడు ఘంటా విష్ణు నివాసంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో,సన్న బియ్యం భోజనాన్ని చేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే లబ్ధి చేకూరుతుందని,భారత దేశ చరిత్రను సన్న బియ్యం ఇచ్చి తిరగ రాసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. గత చరిత్రలలో రేషన్ సన్నబియం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనని,



లబ్ధిదారులతో కూర్చొని భోజనం చేయటం ఇప్పటి వరకు ఎవరో చేయలేదని అన్నారు. ఆదివాసి ఇంట్లో భోజనం చేస్తుంటే కుటుంబ సభ్యులు,చుట్టుపక్కలు అందరూ అభినందనలు తెలియజేశారు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మంత్రివర్యులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తున్నారని, నిరుపేదలకు ఏమేమి అవసరమో వారి సహకారంతో



రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు తున్నారని అభినందనలు తెలియజేశారు. భోజనం చేసిన వారిలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు, చల్లగుండ్ల కృష్ణారావు,కమల్ పాషా, కొల్లి నరసింహారావు, పూచి గోవర్ధన్,యశోద,వీరస్వామి, జొన్నలగడ్డ కృష్ణ వంశీ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ యూత్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల విద్యార్థుల ప్రియనేత కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో సాగుదాం

### నామాల ఆజాద్, వెంకటేష్ పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**
అట్టడుగు పేద వర్గాలకు,మహిళలకు,విద్య కావాలని ఆధిపత్య వర్గాలను ఎదిరించి విద్యార్థుల,మహిళల సమస్యలను పరిష్కారం కోసం పోరాడిన జార్జ్ రెడ్డి స్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు




సాగాలని పి డి ఎస్ యు జాతీయ నాయకులు నామాల ఆజాద్ పిలుపునిచ్చారు.లి స్థానిక ఖమ్మం నగరంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జాతీయ నాయకులు నమల.అజాద్ జార్జ్ బతికుంటే తమ దౌర్జన్యాలు అవకాశవాధాలు సాగవని మనువాదులు పన్నాగం పన్ని కత్తులతో దాడి చేసి హతమార్చిన నాటి నుండి నేటి వరకు ప్రగతిశీల గొంతులు జార్జి ఆశయాన్ని నినదిస్తూనే ఉన్నాయని వారు తెలిపారు. ఏ ఉన్మాద శక్తులైతే జార్జ్ ని దాడి చేసి చంపరే ఆ భావాజాలమే అధికార పగ్గాలను పట్టుకొని హింసాయుత పరిపాలన కొనసాగిస్తుంది. నేడు దేశంలో మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద, మనువాద రాజ్య స్థాపన కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. మోడీ విధానాలు దేశ లౌకిక వ్యవస్థకు, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తికి పెను ప్రమాదకరంగా మార్చుతూ విద్యా సంస్థలను మత ప్రయోగశాలలుగా మార్చేందుకు, నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి, విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరించే కుట్రపూరిత చర్యలకు ఒడిగట్టిందని వారు విమర్శించారు.

స్కిల్ ఇండియా పేరుతో విద్యార్థులను మోసం చేసేందుకు విద్యారంగాన్ని ప్రైవేటు కంపెనీలకు తాకట్టు పెడుతున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కొల్లగొట్టేందుకు పార్లమెట్ ను సైతం దిక్కరించి యూనివర్సిటీల నూతన ముసాయిదాను ఆమోదించే ప్రక్రియను కొనసాగిస్తున్న తరుణంలో జార్జ్ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీలో భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన భావ ప్రకటన, స్వేచ్ఛ హక్కులను హరిస్తూ, ధర్నాలు, నినాదాలు, నిరసన ప్రదర్శనలు, చేయరాదని అప్రజాస్వామిక సర్క్యులర్ తీసుకువచ్చిందన్నారు. హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ గద్దలకు అప్పగించే దుర్మార్గపూరిత చర్యలు చేపడుతున్నదని దుయబట్టారు. ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను వ్యతిరేకిస్తూ, ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్న విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. పాలకుల విధానాలను విద్యార్థి ,యువత, ప్రగతిశీల శక్తులంతా ఐక్యమై సంఘటితంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంలో విద్యార్థి ఉద్యమ కర్తవ్యాలను జార్జిరెడ్డి స్ఫూర్తితో ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పి డి పి డి ఎస్ యు జిల్లా నాయకులు సాధిక్, సందీప్, అలేఖ్య, స్పందన, శైలజ, అఖిల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
శుక్రవారం ఖమ్మం విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో ఎస్ ఈ ఈ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో బాపు మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతిని నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి అక్షర జ్ఞానం బోధించిన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిబాపూలే అని ,అనగారిన



జీవులను వెనుకబడిన బ్రతుకులను జాగృతం చేసిన మానవత విలువలలో త్యాగి అని, పూలే భారతదేశంలో మూడు వేల ఐదు వందల సంవత్సరాలుగా మానవ హక్కులకై విద్యకు ఆస్తికి ఆత్మగౌరవానికి దూరంగా ఉంచబడి, ము క్కలు చెక్కలుగా ఉన్న అసమాన వ్యవస్థపై మొట్టమొదటిసారిగా తిరుగుబాటు చేసిన గొప్ప సామాజిక పితామహుడని కొనియాడారు. మహాత్మ జ్యోతిబాపూలే ఫుల్ మాలి అనే బిసి కులంలో జన్మించారు ఆయన జీవితమంతా సమాజంలోని అట్టడుగు జాతుల కొరకు పోరాడారని 1848వ సంవత్సరంలో తనకు 21 సంవత్సరాల వయసులో అంటరాని ఆధిపత్యంపై పోరాడిన మహా నాయకుడని కొనియాడారు . దోపిడి పీడనలకు ఘోరీ కట్టడానికి వజ్రం లాంటి గ్రంథాలను అందించడమే కాక అనేక హక్కులు కల్పించి జీవితాలలో వెలుగులు నింపిన మహాయోధుడని కొనీయాడారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ చిన్న బాబురావు. స్ ఏ ఓ.జి శ్రీధర్ .ఏ.వో .మురళి, ఏ డి ఈ.ఖాదర్ బాబా,%జూ శీ%, తిరుపతి ,పలువురు ఇంజనీర్లు, అకౌంట్స్ ఆఫీసర్లు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో.. ప్రైవేట్ వాహనాల రద్దీ

### విచ్చలవిడిగా పార్కింగ్.. అడిగే వారేరీ?

**కొత్తగూడెం , ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :**
ఆర్టీసీ మీది మాది మన అందరిదీ అనే నినాదంతో నిర్వహిస్తున్న కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రైవేట్ వాహనాల రద్దీతో ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది. బస్టాండ్లో విచ్చేవిడిగా ప్రైవేటు వాహనాలను పార్కింగ్ చేసి వెళ్లడంతో ఆర్టీసీ బస్సులకు ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరి ఇతర ప్రైవేటు వాహనాలు ఆర్టీసీ బస్టాండ్ లోనికి రాకూడదని డిపో మేనేజర్ హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఆ హెచ్చరికను బేకాతరూ చేస్తూ ఆర్టీసీ బస్సులకు ఇబ్బంది కలిగేలా ప్రైవేటు వాహనాలను అడ్డుపెడుతున్నారు. అదేమిటి అని అడిగితే కొందరు వ్యక్తులు దౌర్జన్యాలకు దిగుతున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న ఓ ప్రైవేట్ హోటల్ వలన ప్రైవేటు వాహనదారులు అల్పాహారం చేసేందుకు ఉదయం ఆరు గంటలకే ఏకంగా కార్లు వేసుకొని వచ్చి గంటల తరబడి ముచ్చటిస్తూ పార్కింగ్ చేసి యదేచ్ఛగా వెళ్ళిపోతున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో కార్ పార్కింగ్ సైకిల్ పార్కింగ్ ఉన్నప్పటికీ ఎందుకు డబ్బులు ఖర్చు పెట్టడం అని తలచి ఉచితంగా బస్టాండ్ ప్రాంగణాన్ని పార్కింగ్ యార్డుగా వినియోగించుకుంటున్నారు. కొంతమంది ఉద్యోగస్తులు బస్టాండ్ ఆవరణలో కార్లు పెట్టి వారి వారి విధులను ముగించుకొని సాయంత్రం సమయంలో వచ్చి కార్లు తీసుకుపోతున్నారు. ఈ ప్రైవేట్ వాహనాల ద్వారా ఆర్టీసీ బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ దిష్టిసారించి ప్రైవేట్ వాహనాల పార్కింగ్ను అరికట్టాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.



**చర్యలు తీసుకుంటున్నాం: డిపో మేనేజర్**

ప్రైవేటు వాహనాలు బస్టాండ్ ఆవరణంలోకి రావద్దని ఎన్నిసార్లు హెచ్చరికలు బోర్డులు పెట్టి చర్యలు తీసుకుంటున్నప్పటికీ మా మాట లెక్కచేయడం లేదని డిపో మేనేజర్ ప్రజా జ్యోతి కి వివరణ ఇచ్చారు. కొన్ని సందర్భాలలో పోలీసులను సైతం ఏర్పాటు చేసి ప్రైవేట్ పార్కింగ్ నిలువరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని బస్టాండ్ ఆవరణంలో ఉన్న ప్రైవేటు హోటల్ వలన అనుమతి లేని ప్రైవేటు వాహనాల పార్కింగ్ ఎక్కువైందని చెప్పుకొచ్చారు. ప్రైవేట్ వాహనాలను బస్టాండ్ ఆవరణంలోకి రాకుండా చర్యలు తీసుకుంటామని అవసరమైతే జరిమానా విధించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# అంగన్వాడి బడులు.. సమస్యల లోగిళ్ళు

- అరకొర వసతులు.. అద్దె భవనాల్లోనే చదువులు..
- మినీ నుంచి మెయిన్‌కు..
- సంతోషం లేని ప్రమోషన్లు
- మంత్రి సీతక్క తొలి సంతకం ఎటుపాయే
- జీతాలు రాక అంగన్వా"డీలా"
- మంత్రి సీతక్క దృష్టి సారించాలి
- వేడుకుంటున్న అంగన్వాడి ఉపాధ్యాయులు

**కొత్తగూడెం, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :**
అంగన్వాడి కేంద్రాలు వంద శాతం అందుబాటులో ఉండాలని పిల్లలు లేరని సాకుతో అంగన్వాడి కేంద్రాలను మూసి వేయడం సరికాదని రానున్న విద్యా సంవత్సరంలో అన్ని కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలని ప్రతి కేంద్రంలో కనీసం 20 మంది చిన్నారులు ఉండేటట్టు బడిబాట తరహాలో గ్రామాల్లో చిన్నారులను గుర్తించి కేంద్రంలో చేర్పించాలని, చిన్నారులకు అందించే పోషికాహారాలు నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతి అంగన్వాడీ కేంద్రానికి గ్రేడింగ్ ఇస్తామని మంచి గ్రేడింగ్ వచ్చిన కేంద్రాల సిబ్బందినీ ఎంపికైన జిల్లా అధికారులకు అవార్డులు ప్రకటిస్తామని ఈ మాటలన్నీ సాక్షాత్తు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ రాష్ట్రంలో పలు జిల్లాలలో అనేక చోట్ల అరకోర వసతులతో అంగన్వాడి కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. వెట్టి చాకిరి నడుమ అంగన్వాడి ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలీచాలని జీతాలతో బ్రతుకు వెళ్లదీస్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు అన్ని రకాలుగా కృషి చేసేందుకు దృష్టి సారించారు. రాష్ట్రంలో జిల్లాలలో ఉన్న మినీ అంగన్వాడి కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తూ మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. దీంతో అరొక్కర వసలతో జిల్లాలో పనిచేస్తున్న మినీ అంగన్వాడి కేంద్రాలు ఏకంగా మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసి అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులకు వేతనాలను పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ వర్గం ఏకంగా మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలను చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆ సంబరాలు కాస్త మూడు నెలలు గడవకముందే ప్రభుత్వం నీరుగార్చింది. పెంచిన వేతనాలు చేతికందక అంగన్వాడి ఉపాధ్యాయులు అప్పుల ఊబిలో చిక్కుకుని భారం అవుతున్నప్పటికీ బాధ్యతగా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు.

**భద్రాద్రి జిల్లాలో అంగన్వాడీల తీరు ఇలా...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 2060 అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వీటిలో 626 మెయిన్ అంగన్వాడి కేంద్రాలు , 853 మినీ అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. 853 సొంత భవనాలు ఉన్న అంగన్వాడి కేంద్రాలు, 762 అంగన్వాడికేంద్రాలుఅద్దెభవనాలలోనేనిర్వహిస్తున్నారు. 445 అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల భవనాలలోనే రెంటు లేకుండా ఉచితంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలు అంగన్వాడీల నిర్వహణ పరిశీలిస్తే 5967 మంది గర్భిణీలు 6681 బాలింతలు, 30, 491 మూడు సంవత్సరాల్లోపు విద్యార్థులు 25479 మంది మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల లోపు గల విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

**జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి.. అంగన్వాడీల ఆధునీకరణకు 2కోట్లు మంజూరు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నెరవేస్తున్న అంగన్వాడి కేంద్రాల పనితీరుపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాలను బలోపేతం చేస్తూ అంగన్వాడీ కేంద్రాలలో అత్యాధునిక పరికరాలను సమకూరుస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని రెండు కోట్ల రూపాయలను మంజూరు చేశారు. దీంతో జిల్లాలో ఉన్న సొంత భవనం కలిగిన అంగన్వాడీ కేంద్రాలు సుమారు 346 కేంద్రాలలో చిన్నారులకు విద్యుత్ తాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాలను



కల్పించారు. అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాలను చిన్నారులను ఆకట్టుకునేలా అందమైన రంగులతో బొమ్మలను వేయించడం అంగనవాడి కేంద్రాల పరిసరాలలో చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించే ఉద్దేశంతో న్యూట్రిషన్ గార్డును పెంచే విధంగా ఆకుకూరలు కూరగాయ మొక్కలను పెంచే విధంగా కృషి చేశారు.

**ఆనందం లేని అప్ గ్రేడ్ ఎందుకు..?**
**మంత్రి సీతక్క తొలి సంతకం ఎటుపాయే**

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే కాకుండా అందులో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రస్తుతం అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీలో మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన మంత్రి సీతక్క రాష్ట్రంలో ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తూ మినీ నుంచి మెయిన్ అంగన్వాడి కేంద్రాలను చేసి అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాలను సైతం పెంచారు. దీంతో నిన్న మొన్నటి వరకు 7800 వేతనాలు పొంది ఉపాధ్యాయులు ఏకంగా 13,650 రూపాయలు ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో సంబరాలు చేసుకున్న ఉపాధ్యాయులు పెంచిన మెయిన్ అంగన్వాడి ఉపాధ్యాయుల వేతనాలు అందించకుండా కాలయాపన చేస్తూ వారి ఆశలను అడియాశలు చేశారు. వేతనాలు పెంచిన అంటే పెంచి చివరకు విడుదల చేయకుండా ప్రస్తుతం మూడు నుంచి నాలుగు నెలల వేతనాలు పెండింగ్లో ఉంచారు. సకాలంలో వేతనాలు అందక అంగన్వాడి ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**బడిబాట విజయవంతం కోసం ప్రత్యేక డ్రైవ్**
**ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్.. స్వర్ణలత లెనినా**

జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తూ ఆ కేంద్రాలకు చిన్నారులను రప్పించే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వర్ణలత లెనినా ఈ ఏడాది జూన్ 1 వ తేదీ నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ మొదటి వారంలో చేపట్టి బడిబాట కార్యక్రమంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు తప్పనిసరిగా కార్యక్రమాలను చేపట్టి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలో ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు బాధ్యతతో పని చేయాలని నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ సేవలు, నిధుల ఉపయోగం పై సమీక్ష సమావేశం

డా. బి. కళావతి బాయి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ అసిస్టెంట్ లకు, డాటా ఎంట్రి ఆపరేటర్లకు 'జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం. ) ద్వారా అందిస్తున్న వైద్యసేవలు, నిధుల (ఫండ్స్) ఉపయోగం పై సమీక్షా సమీవేశం నిర్వహించగా జిల్లా



వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ ల పనితీరు మెరుగు పడాలని, మందుల వివరాలు అన్నీ ఈ ఔషధిలో ప్రతిరోజు నమోదు చేయాలని, పి.హెచ్.సి. లో ఉన్నటువంటి మందుల వివరాలు డిస్ప్లె బోర్డు మీద అందరికి అర్ధమయ్యే విధంగా రాసిపెట్టాలని, డ్రగ్స్ స్టాక్ రిజిస్టర్ సరిగ్గా మెయింటైన్ చేయాలని తెలిపారు. ఎక్స్పైరీ మందుల వివరాలు చూసి జాగ్రత్తలు పాటించాలని, సేవల వివరాలు అన్ని ఈ.హెచ్.ఐ. ఎం.ఎస్. లో అప్ డేట్ చేయాలనీ, కొత్తగా వచ్చిన ఎం.ఎల్. హెచ్.పి.లకు, డి.ఈ.ఓ.లకు హెచ్.ఐ.ఎం.ఎస్, ఎం.సి.హెచ్.కిట్, ఎఫ్.పి.ఎల్, ఎం.ఐ.ఎస్, ఆరోగ్య మహిళ, అమ్మకోసం, పి.ఎం.ఎస్.ఎం. ఏ, ఈవిన్, యువిన్, ఈ ఔషది, ఈ సంజీవని, ఐ.ఎం.ఐ, ఎన్.సి.డి, టెలీ మానస్, వయో వృద్ధుల ఆరోగ్య రక్షణ, ఐ.డి.ఎస్.పి, ఎన్.ఎల్.ఈ.పి,టి. హబ్ మొదలైన జాతీయ ఆరోగ్య మిషన్ పోర్టల్స్ గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ. డా. సైదులు, ప్రోగ్రాం అధికారులు డా. వెంకటరమణ, డా. రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. మోతియా కార్యక్రమాలను క్షుణ్ణంగా సమీక్షించారు. డెమో సుబ్రహ్మణ్యం, ఆఫీస్ సూపరింటెండెంట్లు రాజేందర్, ఉమాదేవి, రమాదేవి, హెల్త్ ఎడుకేటర్ అన్వర్ ఎన్.హెచ్.ఎం.(డి.పి.ఓ) దుర్గ, జైసి సీభా, నర్సయ్య, ఎం.ఎల్.హెచ్.పి. లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

మొదటిపేజీ తరువాయి..

, బైబిల్ హౌస్, సిటీ లైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్డ్ రామ్‌గోపాల్‌పేట రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీవో జంక్షన్, లీ రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపిరీయల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా సాగుతూ తాడ్‌బండ్‌లోని హనుమాన్ టెంపుల్‌కు చేరుకుంటుంది. ఈ శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసు శాఖ శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. ఈ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్ ÷-లపై ఓవర్, ప్రకాశ్ నగర్ ÷-లపై ఓవర్, పారడైజ్ ÷-లపై ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవాలని సలహా ఇచ్చారు. ఈ శోభాయాత్రలో భక్తుల భద్రత , ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు- చేసింది, కాబట్టి నగరవాసులు ఈ ఆంక్షలకు సహకరించి, హనుమాన్ జయంతి వేడుకలు సాంతం సజావుగా జరిగేలా తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

మొదటిపేజీ తరువాయి..

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారధ్యంలోనే




బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ-జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ తాకట్టు- పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు- అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు- అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

మొదటిపేజీ తరువాయి..

, బైబిల్ హౌస్, సిటీ లైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్డ్ రామ్‌గోపాల్‌పేట రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీవో జంక్షన్, లీ రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపిరీయల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా సాగుతూ తాడ్‌బండ్‌లోని హనుమాన్ టెంపుల్‌కు చేరుకుంటుంది. ఈ శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసు శాఖ శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. ఈ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్ ÷-లపై ఓవర్, ప్రకాశ్ నగర్ ÷-లపై ఓవర్, పారడైజ్ ÷-లపై ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవాలని సలహా ఇచ్చారు. ఈ శోభాయాత్రలో భక్తుల భద్రత , ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు- చేసింది, కాబట్టి నగరవాసులు ఈ ఆంక్షలకు సహకరించి, హనుమాన్ జయంతి వేడుకలు సాంతం సజావుగా జరిగేలా తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

- -మేం పాలకుల పక్షం కాదు..పాత్రికేయుల పక్షమే
- -రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి
- -రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ప్రధాన కార్యదర్శి బసవపునయ్య
- -రంగారెడ్డి జిల్లాలో భారీగా సభ్యత్వ నమోదు
- -ఫెడరేషన్ లో చేరిన వివిధ యూనియన్ల నేతలు

రంగారెడ్డి, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 11: రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులకు అండగా ఉండేందుకు ప్రత్యామ్నాయ ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిన ఫెడరేషన్ జర్నలిస్టుల ఆదరణతో నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం, వివిధ యూనియన్ల నేతల చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం లేదని, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రధాన జర్నలిస్టు యూనియన్లు జర్నలిస్టుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు.





జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు తగ్గింపు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సి వుందని అన్నారు. హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ నిర్వహించబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు దేవేందర్, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి జగదీష్, జిల్లా కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ లో చేరిన 200 మంది జర్నలిస్టులు**

రంగారెడ్డి జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీఎస్ యూడబ్ల్యూజే-ఐజేయూ అనుబంధం), తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే-143) యూనియన్ లకు చెందిన దాదాపు రెండు వందల మంది జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు.

సూర్య దినపత్రిక జిల్లా బ్యూరో రిపోర్టర్ గణేష్, వార్త జిల్లా బ్యూరో రఘుపతి, సాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీశైలం, దిశ జిల్లా బ్యూరో సురేష్ తదితరులతో పాటు వివిధ పత్రికలకు చెందిన రెండు వందల మంది జర్నలిస్టులు ఆయా జర్నలిస్టు యూనియన్లకు రాజీనామా చేసి ఫెడరేషన్ లో చేరారు. వీరందరికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు.

## ఆరుగురు జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**-ఏపీ ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**


రంగారెడ్డి, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 11: సాక్షి దినపత్రిక సంపాదకులు ధనంజయరెడ్డితో సహా పల్నాడు జిల్లాకు చెందిన ఆరుగురు జర్నలిస్టులపై ఏపీ ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసనపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, కార్యదర్శి ఇ. చంద్రశేఖర్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(టీబీజేఏ) రాష్ట్ర అధ్యక్షురాలు పి.రాధిక, ప్రధాన కార్యదర్శి జ్యోతిబసు తదితరులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మాచర్ల మండలంలో జరిగిన పి హరిశ్చంద్ర అనే వ్యక్తి హత్య కేసు ప్రచురణ వార్త కారణంగా సమాజంలో వైషమ్యాలు పెచ్చరిల్లుతాయనే సాకుతో జర్నలిస్టులపై కేసు బనాయించడం సరికాదని పేర్కొన్నారు. నిందితులను పట్టుకుని శిక్షించాల్సిన పోలీసులు ఆ పనికి బదులుగా ఈ తరహా కేసులు పెట్టడం అన్యాయమని వారు ఖండించారు. ప్రచురితమైన సమాచారంలో తప్పులుంటే వాటిని సవరించుకునేందుకు వివిధ మార్గాలున్నాయని గుర్తు చేశారు. ఇంకా అభ్యంతరాలు ఉంటే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు ఫిర్యాదు చేసుకోవచ్చని వివరించారు. ఆ అవకాశాలను వదిలేసి మీడియాను, జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేసేలా పోలీసులు అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. సాక్షి సంపాదకులు ధనంజయ రెడ్డి, ఇతర జర్నలిస్టులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, అందుకు ఏపీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మినరల్ వాటర్ సురక్షితమేనా..?



- -ఇష్టారాజ్యంగా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు..!
- -నాణ్యత ప్రమాణాలు గాలికి..?
- -క్యాన్ లను శుభ్రం చేయని నిర్వాహకులు..?
- -వేసవి తాకిడికి పెరిగిన వినియోగం..!
- -తయారీపై పర్యవేక్షణ కరువు..?
- -అసలు వాటర్ ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయా..?
- -తనిఖీలు నిర్వహించని అధికారులు..?

**ఇల్లందుతో పాటు పరిసర ప్రాంతాల్లో తయారవుతున్న మినరల్ వాటర్ సురక్షితమేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేటి ఆధునిక యుగంలో సుమారుగా 80 శాతానికి పైగా మినరల్ వాటర్ కు అలవాటు పడ్డారు. ఎక్కడికి వెళ్లినా కానీ ఎవరైనా మంచిని ఇస్తే మినరల్ వాటరా లేవా.. అని అడిగే పరిస్థితి నెలకొంది. ఇలా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఈ మధ్య కాలంలో ఇష్టానుసారంగా మినరల్ వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. ముఖ్యంగా ఈ వాటర్ ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయో లేవో తెలియని పరిస్థితి. ప్రధానంగా నీటిని క్రమ పద్ధతిలో శుద్ధి చేస్తున్నారా..? నీటి నమూనాలు సేకరిస్తున్నారా..? తదితర అనేక అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. వేసవి తాకిడికి తాగునీటి వినియోగం ఎక్కువ కావడం వల్ల మెజార్టీ ప్రజలు మినరల్ వాటర్ వైపు ఆసక్తి చూపుతున్నారు. వాటర్ ప్లాంట్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలున్నాయి. ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అధికారులు దృష్టి పెట్టకపోవడం పట్ల సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**



ఇల్లందు, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి : ఇల్లందు, పరిసర ప్రాంతాలలో పదుల సంఖ్యలో



మినరల్ వాటర్ ప్లాంట్ లు ఉన్నాయి. ఇవి కాకుండా ఐఎస్ఐ మార్కు కలిగిన బ్రాండెడ్ మినరల్ వాటర్ కంపెనీలు బాటిల్స్, క్యాన్లలో నీటిని సరఫరా చేస్తుంటారు. అయితే ఈ నీరు ఎంత సురక్షితం అనే అనుమానాలు లేకపోలేదు. వేసవిలో రూ.కోట్ల వ్యాపారాన్ని నిర్వహించే మినరల్ వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ ఎవరూ చూస్తున్నారనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు లేవని చెప్పొచ్చు. ఈ వాటర్ ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి నిర్ధరిస్తున్నారా..? నీళ్లను క్రమ పద్ధతిలో శుద్ధి చేస్తున్నారా..? ఇవి తాగడానికి సురక్షితమేనా..? అని పర్యవేక్షించే వారెవ్వరూ లేకపోవడంతో వాటర్ ప్లాంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. వాటర్ ప్లాంట్ల నుంచి సరఫరా చేసే వాటర్ క్యాన్లు 90 సార్ల కంటే ఎక్కువగా వినియోగించితే అవి ఉపయోగించకూడదు. వాటర్ ప్లాంట్లలో ఏళ్ల తరబడి క్యాన్లను మార్చిన దాఖలాలు లేవని తెలుస్తుంది. కొన్ని వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు మాత్రం కొంతమేర నిబంధనలు పాటిస్తున్నట్టు సమాచారం.

### క్రమ పద్ధతిలో కానరాని శుద్ధి

మినరల్ వాటర్ ప్లాంట్లలో నీటిని క్రమ పద్ధతిలో శుద్ధి చేయడం లేదనే విమర్శలున్నాయి. బోరు నుండి వచ్చే నీటిలో మోతాదుకు మించి మినరల్స్ ఉంటాయి. మెగ్నీషియం, సల్ఫేట్, బోరాన్, మాంగనీస్ తదితర మినరల్ అతిగా ఉంటే అవి మనిషి శరీరానికి హాని కలిగిస్తాయి. ఈ జలాలను ఆర్ఓ ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసి సాధారణ జలాలుగా మార్చుతారు. భార జలాలను ఆర్ఓ ప్లాంట్ల ద్వారా 3 దశల్లో ఫిల్టర్ చేస్తారు. మొదటి దశలో ట్రీ ఫైల్టరైజేషన్ సాలిడ్ వాటర్, రెండవ దశలో ఉప్పు శాతాన్ని తగ్గించడం, మూడోదశలో బ్యాక్టీరియాను తగ్గిస్తారు. మూడు దశల్లో ఏమాత్రం హెచ్చుతగ్గులు ఉన్న నీరు ఆరోగ్యానికి హానికరమని నిపుణులు అంటున్నారు. 100 లీటర్లను ఆర్ఓ ప్లాంట్ ద్వారా ఫిల్టర్ చేస్తే కేవలం 10 నుండి 15 లీటర్ల తాగునీరు మాత్రమే వస్తాయి. మిగిలిన నీరు తాగడానికి పనికిరాదు. అంతేకాకుండా గుర్తింపు పొందిన ఆర్ఓ ప్లాంట్లలో సైతం కనీస నిబంధనలు పాటించడం లేదనే విమర్శలున్నాయి. ప్రధానంగా ఒక బోరు వేసి భారీ ప్లాస్టిక్ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసుకొని మినరల్ వాటర్ దందా కొనసాగిస్తున్నట్లు విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఏ అధికారి పర్యవేక్షణ ఉండదనే ధీమాలో వాటర్ ప్లాంట్లను నెలకొల్పి ప్రజల ప్రాణాలతో చెరగాటం ఆడుతున్న ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవనేది తెలుస్తుంది.

### ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

మినరల్ వాటర్ నాణ్యతపై అనేక అనుమానాలు ఉన్నాయి. క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టారాజ్యంగా తయారు చేస్తుండడం వల్ల ఇవి నిత్యం తాగితే దీర్ఘ కాలంలో అనేక వ్యాధులు సక్రమించే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కీళ్ల నొప్పులకు ఆస్కారం ఉందనే ప్రచారం బాగా ఉంది. వీటివల్ల డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు లేకపోలేదు. టోటల్ డిస్పెన్సస్ సాలిడ్ (టీడీఎస్) 100 నుండి 300 శాతం లోపు ఉండాలి. ఇవి తక్కువైనా, ఎక్కువైనా హానికరమే. ఫుడ్ ఇన్స్పెక్టర్లు మాత్రం తాము ప్యాకేజీ వాటర్ బాటిల్స్, పౌచలను మాత్రమే పర్యవేక్షించే అధికారం ఉందని అంటున్నట్లు సమాచారం. 20 లీటర్ల క్యాన్లతో పాటు పెద్ద పెద్ద డ్రమ్ములలో మినరల్ వాటర్ నింపి ట్రాలీ, ఆటోలలో అమ్మే వాటర్ ను స్థానిక సంస్థలు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలు పాటించకుండా ఇస్తానురాజ్యంగా నెలకొల్పిన వాటర్ ప్లాంట్లను తనిఖీలు చేపట్టి నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## నాంపల్లి ఫోక్సె కోర్టు సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి..

నెలకొంది. 2023లో శ్రీనివాస్ అనే వ్యక్తి మైనర్ బాలికను సెల్‌ఫోన్ ఇస్తానని మాయ మాటలతో మభ్యపెట్టి తన ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక ప్రాణాలతో బయటపడిన తర్వాత, తల్లిదండ్రులు వెంటనే నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు విచారణ సమయంలో కోర్టుకు అందిన ఆధారాలు, బాలిక ధైర్యంగా ఇచ్చిన వాంగ్మూలం, వైద్య నివేదికలు అన్నీ నిందితుడిపై అభియోగాలను నిరూపించాయి. పోక్సో చట్టం కింద ఈ కేసును విచారించిన నాంపల్లి ప్రత్యేక కోర్టు, నేరం



నిరూపితమైందని తేల్చి, శ్రీనివాస్‌కు 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా, నిందితుడిపై జరిమానా కూడా విధించింది. ఈ తీర్పుతో మైనర్ బాలికలపై హింసను తట్టు-కోలేని స్థితిలో ఉన్న కుటుంబాలకు ఒక ధైర్యం లభించినట్లయిందని అనేకమంది న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.

## టెట్ షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 2లక్షల మందికి పైగా హాజరయ్యారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967